

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం 09, మార్చి 2026


## చత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంఘం
# సేవలు అభినందనీయం

- డీఎస్పీ ఆదినారాయణ
- ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం
- జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన డి ఎస్ పి

2 లో..






కొత్తగూడెం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)- చత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంఘం సేవాలు అభినందనీయమని కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ పేర్కొన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రతి నెల నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా 7వ దఫా ఉచిత కంటి వైద్యశిబిరం ఆదివారం విజయవంతంగా నిర్వహించారు. పట్టణంలోని రైతు బజార్ సమీపంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి డీఎస్పీ ఆదినారాయణ, 3 టౌన్ సీఐ ఇంద్రసేన రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

## గవర్నర్ నిలయంలో ఆత్మీయ వీడ్కోలు

2 లో..



## మహిళా దినోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు



ఆకట్టుకున్న చిన్నారి జశ్వితశ్రీ భరతనాట్యం ప్రదర్శన.

2 లో..

ఖమ్మం, ఎడ్యుకేషన్ సూర్య (మేజర్ న్యూస్) ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రం నారీ శక్తి మరియు ఉగాది పురస్కారాలు కార్యక్రమంలో సాంస్కృతి కార్యక్రమంలో చిన్నారుల భరతనాట్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## గర్భాశయ క్యాన్సర్ నిర్మూలనకు
# హెచ్‌పివి టీకా ఒక వరం

-బాలికల ఆరోగ్య సంరక్షణతోనే సమాజం సురక్షితం
-మహిళల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలి
-ప్రతి బాలికకు వ్యాక్సిన్ అందేలా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలి
-క్యాన్సర్ రహిత జిల్లాగా మార్చేందుకు యంత్రాంగం కృషి చేయాలి
-ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ అంకిత్

2 లో..




## ఆసుపత్రి పారిశుధ్యంలో
# స్పష్టమైన మార్పు కనపడాలి



2 లో..

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్) వారం రోజుల వ్యవధిలో ఆసుపత్రి పారిశుద్ధ్యంలో స్పష్టమైన మార్పు తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.ఆదివారం ఖమ్మం జనరల్ ఆసుపత్రి లోని పారిశుద్ధ్య నిర్వహణను 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంఘం సేవాలు అభినందనీయం






ఆర్థికంగా వెనుకబడిన వారు వృద్ధులకు కంటి చికిత్స అందించాలనే ఉద్దేశంతో ఈ శిబిరాలను ప్రతి నెలా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఇప్పటివరకు నిర్వహించిన శిబిరాల ద్వారా 600కు పైగా ఉచిత కంటి ఆపరేషన్లు చేయించి అనేక మంది మళ్లీ చూపు పొందేలా సహాయం చేసిన వారి కృషిని కొనియాడారు. భవిష్యతులో కూడా ఇలాంటి మరిన్ని సేవ కార్యక్రమాలను నిర్వహించాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ శిబిరంలో మొత్తం 280 మంది బాధితులు కంటి పరీక్షలు (ఒపీ ) చేయించుకున్నారని తెలిపారు. వారిలో 95 మంది రోగులను ముత్యబిందు (క్యాటరాక్ట్) శస్త్రచికిత్స కోసం ఎంపిక చేసి ఉచిత ఆపరేషన్ కోసం ఆసుపత్రికి తరలించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సభ్యులు కీలక పాత్రను రేఖ రాజశేఖర్, గునిగంటి హేమచందర్, నమ్మి జగదీష్, సుంకు కనకరాజు, పెద్దిరెడ్డి గోపి, టిఆర్ఎస్ సురేష్, దామర కరుణాకర్, అతులూరి అరుణ్, ఠాకూర్ నారాయణ్ సింగ్, సుదర్శన్ వనమాల, లోకాలబోయిన రమేష్, పులికంటి సుధాకర్, కపిల్ రాజు, కోరి జగదీష్, శ్రీరాముల శివకిరణ్ లు పోషించారు. శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆసుపత్రి పారిశుద్ధ్యంలో స్పష్టమైన మార్పు కనపడాలి





ఆస్పత్రి సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ కేంద్ర భవనం నిర్మాణ పనులను, పార్కింగ్ స్థలం, ఆసుపత్రి పరిసరాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆర్ఎంఓ లు ఆసుపత్రి నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, సిబ్బంది హాజరు నుంచి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయా లేదా అనే అంశం వరకు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రి వద్ద పార్కింగ్ సక్రమంగా నిర్వహించేందుకు ఒక ఏజెన్సీ గుర్తించి బాధ్యతలు అప్పగించాలని తెలిపారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆస్పత్రిలో పనికి రాని పాత ఫర్నిచర్, ఎక్విప్మెంట్ పూర్తి స్థాయిలో తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడ కూడా చెత్త ఉండటానికి ఆస్కారం ఉండవద్దని అన్నారు. ఖమ్మం జనరల్ ఆసుపత్రికి నిబంధనల ప్రకారం 200 మంది పారిశుద్ధ్య సిబ్బంది ఉన్నప్పటికి ఆసుపత్రి పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మార్చి 15 వరకు చేపట్టే ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ లో భాగంగా ఆసుపత్రిలో స్పష్టమైన మార్పు కనిపించాలని, పారిశుధ్య సిబ్బందికి సరిగ్గా డ్యూటీ కేటాయిస్తూ ఫలితాలు వచ్చేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.రాబోయే వర్షాకాలంలో ఆసుపత్రి ప్రాంగణంలో ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో ఆవరణలో నిర్మించనున్న రోడ్డుపై నీరు నిల్వ ఉండకుండా నాణ్యతతో చేపట్టాలని, ఆసుపత్రిలో అవసరమైన టాయిలెట్స్ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, అవసరమైతే అదనపు పారిశుద్ధ్య స్టాఫ్ నియమించి వేగంగా ఆసుపత్రి, పరిసరాలు క్లీన్ చేయాలన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్, ఆర్ఎంఓ డా. రాంబాబు, డా. రాజేంద్రప్రసాద్, వైద్య అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## గవర్నర్ నిలయంలో ఆత్మీయ వీడ్కోలు



ఖమ్మం, సూర్య బ్యూరో : తెలంగాణ గవర్నర్‌గా పని చేసిన జిష్ణు దేవ్ వర్మకి ఆదివారం సాయంత్రం గవర్నర్ నిలయంలో మంత్రి పొంగులేటి ఘనంగా వీడ్కోలు పలికారు. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి గవర్నర్‌కు పుష్పగుచ్ఛంతో అభినందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. రాష్ట్రానికి ఆయన అందించిన సేవలను గుర్తుచేసుకుంటూ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. సుమారు అరగంట పాటు సాగిన ఈ భేటీలో పలు అంశాలను నెమరువేసుకుంటూ గవర్నర్ కు హృదయపూర్వక వీడ్కోలు పలికారు.

## గర్భాశయ క్యాన్సర్ నిర్మూలనకు హెచ్‌పివి టీకా ఒక వరం



కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)– బాలికల ఆరోగ్య సంరక్షణతోనే సమాజం సురక్షితంగా ఉంటుందని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలికలను గర్భాశయ కంఠ క్యాన్సర్ నుండి రక్షించేందుకు ప్రభుత్వం చేపట్టిన హెచ్‌పివి (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకా కార్యక్రమాన్ని ఆదివారం ఆయన కొత్తగూడెం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహనా సదస్సులో ఎమ్మెల్యే మాట్లాడుతూ క్యాన్సర్ వంటి మహమ్మారిని ప్రాథమిక దశలోనే నివారించేందుకు ఈ టీకా ఎంతో దోహదపడుతుందని, దీనిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలోని అర్హులైన బాలికలందరికీ ఈ టీకా అందేలా వైద్య ఆరోగ్య శాఖ పకడ్బందీ చర్యలు తీసుకుంటోందని తెలిపారు. మూఢనమ్మకాలను వీడి శాస్త్రీయ పద్ధతుల్లో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, మహిళల సంక్షేమం కోసం యంత్రాంగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రాధామోహన్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు

రాయల్ సక్సెస్ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ స్వరమాధురి కల్చర్స్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో సెక్రెటరీ లక్ష్మీ ప్రసన్న తెలంగాణ చీఫ్ కో ఆర్గనైజేషన్ ఈసంపల్లి నాగేష్ మాట్లాడుతూ అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ తెలంగాణ చీఫ్ కో ఆర్గనైజేషన్ వారు మహిళా దినోత్సవ సందర్భంగా అవార్డు విజేతలకు అవార్డులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్దలు తెలంగాణ ప్రజా జీవన పార్టీ అధ్యక్షులు చుండు శోభన్ బాబు, ఖమ్మం కళాపరిషత్ అధ్యక్షులు నాగవత్తి రవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో విజేతలు మరియు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మైనార్టీ కుటుంబాల జీవన స్థితిగతులు మెరుగుపడాలి

-పేద ముస్లింల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి
-కొత్తగూడెం నియోజకవర్గంలో 1260 మందికి రంజాన్ తోఫా మంజూరు
-ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
-మసీదే బైతుల్లాలో నిరుపేదలకు పండుగ కానుక అందజేత



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-మైనార్టీ కుటుంబాల జీవన స్థితిగతులు మెరుగుపడాలని, అందుకోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. కొత్తగూడెం పట్టణంలోని మసీదే బైతుల్లాలో నియోజకవర్గ వ్యాప్తంగా 1260 మంది నిరుపేద ముస్లిం కుటుంబాలకు మంజూరైన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేవలం పండుగ కానుకలకే పరిమితం కాకుండా ముస్లిం మైనార్టీల సామాజిక, ఆర్థికాభివృద్ధి కోసం శాశ్వత ప్రాతిపదికన పథకాలు అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో నిరుపేద ముస్లిం సోదరులు సంతోషంగా పండుగ జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ తోఫా కిట్లను అందజేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ బస్తీల్లో ఉన్న అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఈ కానుక అందేలా అధికారులు పారదర్శకత పాటించాలని సూచించారు. రంజాన్ పండుగ క్రమశిక్షణకు, మానవత్వానికి గొప్ప సందేశాన్ని ఇస్తుందని కొనియాడారు. సంస్కృతిని, సాంప్రదాయాలను కాపాడుకుంటూ, అన్ని మతాల వారు అన్నదమ్ముల్లా కలిసిమెలిసి జీవించాలని పిలుపునిచ్చారు. పేదల సంక్షేమం కోసం, వారి హక్కుల పోరాటంలో తాము నిరంతరం ముందుంటామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. మైనార్టీల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సీఐ ఇంద్రాసిన రెడ్డి, ముస్లిం మైనారిటీ రాష్ట్ర నాయకులు నయీమ్ ఖురెషి, అభిద్ హుస్సేన్, ఎస్ కే ఫహీమ్, ఎండి యూసఫ్, జాఫర్ ఖురేషి, జానీ, రంజాన్ ఖాన్, సిపిఐ నాయకులు గెద్దాడు నగేష్, నేరెళ్ల రమేష్, మాచర్ల శ్రీనిబస్, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయంచారి తదితరులు పాల్గొన్నారు.

# పోడు సాగుదారులపై నిర్బంధాలు వద్దు

-పేదల సాగు భూములను స్వాధీనం చేసుకునే చర్యలకు స్వస్తి చెప్పండి
-కొత్తగా అడవి ఆక్రమణ జరగకుండా పూర్తి సహకారం
-ఏజెన్సీలో అభివృద్ధి పనులకు అటవీశాఖ సహకరించాలి
-ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-పోడు సాగుదారులపై నిర్బంధాలు ఆపాలని, అనాదిగా సాగుచేసుకుంటున్న పోడు భూములను స్వాధీనం చేసుకునే చర్యలకు స్వస్తి చెప్పాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అటవీశాఖ అధికారులకు సూచించారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని జిల్లా అటవీశాఖ అధికారి కార్యాలయంలో అటవీ శాఖా అధికారులు, స్థానిక నాయకులు, పోడు రైతులతో ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లాలో, ముఖ్యంగా కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో ఏళ్లుగా పోడు భూములను నమ్ముకుని జీవిస్తున్న గిరిజనులను ఇబ్బందులకు గురిచేయొద్దన్నారు. నిరుపేదలు సాగు చేసుకుంటున్న భూములను స్వాధీనం చేసుకోవడం వల్ల వారి ఉపాధి దెబ్బతింటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సాగులో ఉన్న భూముల్లో కందకాలు తవ్వడం, మొక్కలు నాటడం వంటి చర్యల వల్ల గిరిజనులు తీవ్రంగా నష్టపోతారని పేర్కొన్నారు. అయితే, కొత్తగా అటవీ భూములు ఆక్రమణకు గురికాకుండా అటవీశాఖ తీసుకునే ప్రతి చర్యకు తాము పూర్తిస్థాయిలో సహకరిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అడవుల సంరక్షణ ఎంత ముఖ్యమో, పేదవాడి కడుపు నిండడం కూడా అంతే ముఖ్యమని గుర్తుచేశారు. గిరిజన ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, తాగునీటి పథకాలు, గ్రామీణ రహదారుల వంటి అభివృద్ధి పనులకు అటవీశాఖ అడ్డంకులు సృష్టించకుండా సహకరించాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం ఫారెస్ట్ క్లియరెన్స్ వేగంగా ఇవ్వాలన్నారు. అటవీ సంరక్షణ, గిరిజనుల సంక్షేమం సమతుల్యంగా సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ఎఫ్‌డివో బాబు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, రాష్ట్ర రైతు సంఘం నాయకులు ముత్యాల విశ్వనాథం, సిపిఐ మండల కార్యదర్శి దీటి లక్ష్మీపతి, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్)-జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని కొత్తగూడెం క్లబ్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రమేష్ సతీమణి రాజ్యలక్ష్మి, క్లబ్ సెక్రటరీ కోనేరు పూర్ణ చందర్ రావు సతీమణి పద్మావతి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మహిళలు కుటుంబ పోషణలో, పిల్లల అభివృద్ధిలో కృషి చేస్తారని కొనియాడారు. నేడు మహిళలు అన్ని రంగాలలో రానిస్తున్నారని, సమాజంలో మహిళలు ధైర్యం సాహసాలతో విప్పత్తులను ఎదురుకోవాలని సూచించారు. మహిళా సాధికారతకు కృషి చేయాలని, మహిళలు అన్ని రంగాలలో రాణించాలన్నారు. అనంతరం జరిగిన సంస్కృతిక కార్యక్రమంలో ఆటపాటలతో మహిళలు తమ ఆనందాలను పంచుకున్నారు. అనంతరం 60 ఏళ్ళు నిండిన క్లబ్ సభ్యుల భార్యలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేకా రత్నకుమారి, కృష్ణ కుమారి, పలివెల గాయత్రి, కోనేరు రాణి, గుమ్మడి సృజన, డాక్టర్ సుగుణ, డాక్టర్ శిరీష, తాటిపల్లి రాజేశ్వరి, అయితా విజయలక్ష్మి, పల్లపోతు కవితాలక్ష్మి, పబ్బతి రాణి, పబ్బతి రోహిణి, తదితరులు పాల్గొన్నారు.



## మహిళా దినోత్సవం సందర్భంగా పోలీస్ స్టేషన్లో మహిళా సిబ్బందికి సన్మానం



అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అశ్వారావుపేట పోలీస్ సర్కిల్ కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా సిబ్బందిని సీఐ నాగరాజు, ఎస్ఎచ్ఓ అశ్వారావుపేట టి. యయాతి రాజు తోటి సిబ్బంది సన్మానించారు. అశ్వారావుపేట మరియు దమ్మపేట పోలీస్ స్టేషన్‌లలో విధి నిర్వహణలో సమర్థవంతంగా తమ పాత్ర పోషిస్తున్న మహిళా సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు. మహిళలు సమాజంలో, ముఖ్యంగా పోలీస్ విభాగంలో అందిస్తున్న అమూల్య సేవలను సీఐ నాగరాజు ప్రత్యేకంగా ప్రశంసించారు. విధి నిర్వహణలో మహిళలు చూపుతున్న త్యాగం, సమర్థతకు గుర్తింపుగా ఈ సన్మానం జరిగిందని ఎస్ఎచ్ఓ యయాతి రాజు తెలిపారు. సర్కిల్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## నాల్గవ వార్డులో 99 రోజుల ప్రజాపాలన కార్యచరణ



### -మున్సిపల్ కమిషనర్ ను సన్మానించి దూదేకుల బజారు వాసులు

అశ్వారావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్)- 99 రోజుల ప్రజాపాలన కార్యచరణలో భాగంగా అశ్వారావుపేట మున్సిపల్ కమిషనర్ బి. నాగరాజు 4వ వార్డులో ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా తడి చెత్త, పొడి చెత్తలను బయట వేయకుండా, ప్రతిరోజూ మున్సిపాలిటీ వాహనాలు వస్తున్నాయని తెలియజేసి, చెత్తను వాహనాల్లోనే పోసి పెట్టమని నివాసులకు సూచించారు. వార్డులోని దూదేకుల బజారు నివాసులు మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం నిర్వహించారు. పరిరక్షణా కార్యక్రమాల పట్ల మున్సిపల్‌తో సహకరిస్తామని నివాసులు తెలిపారు.



# మహిళల సేవలు అభినందనీయం

**-డీఎస్పీ సతీష్ కుమార్**
**-పోలీస్ స్టేషన్ లో మహిళా దినోత్సవ వేడుకలు**




పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్ లో డీఎస్పీ ఆర్ సతీష్ కుమార్ పాల్వంచ సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో కలిసి మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ అధికారులును, సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, మహిళల్లో సంకల్పశక్తి ఎక్కువగా ఉంటుందని, వారు ఏ రంగంలోనైనా గొప్ప విజయాలు సాధించగలరన్నారు. దేశంలోని అన్ని రంగాల్లో మహిళలు ఉన్నత స్థానాలకు చేరుకుంటూ పురుషులతో సమానంగా రాణిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో హక్కులు ఉన్నాయని తెలిపారు.మహిళా అధికారులు తమ పూర్తి శక్తి, సామర్థ్యాలతో విధులు నిర్వహిస్తూ తమ లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. పురుషుల కంటే మహిళల్లో నిబద్ధత ఎక్కువగా ఉంటుందని, పలు విభాగాల్లో మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా సేవలందిస్తున్నారని తెలిపారు.పోలీస్ స్టేషన్లలో రిసెప్షన్ విధులు, కోర్టు డ్యూటీ ఆఫీసర్, రైటర్, పెట్రోలింగ్, బ్లూ కోట్స్, సైబర్ వారియర్స్, పాఠశాలలు మరియు కళాశాలల్లో షీ టీమ్స్ ద్వారా సైబర్ క్రైమ్‌లపై అవగాహన కార్యక్రమాలు, ముఖ్యమైన బందోబస్త్ బాధ్యతలను మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది సమర్థంగా నిర్వహిస్తున్నారని అన్నారు. గృహహింస, వైవాహిక వివాదాల వంటి కేసుల్లో బాధిత మహిళలకు కౌన్సెలింగ్ అందిస్తూ మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని అభినందించారు.మహిళలు పలు రంగాల్లో సాధిస్తున్న విజయాలు రాబోయే తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని,మహిళా అధికారులు ధైర్యంగా ఉండి తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు. మహిళా పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ టౌన్ ఎస్సై తోట నాగరాజు , బూర్గంపాడు ఎస్సై ప్రసాద్ , పాల్వంచ రూరల్ ఎస్సై సురేష్, పాల్వంచ టౌన్ ఎస్సై కళ్యాణి, ఇంకా పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో అన్ని రంగాల్లో మహిళలది కీలక పాత్ర

**-అన్ని రంగాల్లో మహిళలకు సమాన రిజర్వేషన్ కల్పించాలి**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- పట్టణపరిధిలోని సి ఆర్ భవన్ సిపిఐ కార్యాలయంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ దినోత్సవం సందర్భంగా మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వీసంశెట్టి పద్మజ అధ్యక్షతన మహిళా సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు ఎం ఉమా, ఉపాధ్యాయురాలు వివేక్ సింధులను సన్మానించారు. అలాగే మండల పరిధిలో మహిళా సర్పంచులకు, మున్సిపల్ కార్పొరేటర్ లకు శాలువాలు కప్పి, మెమొంటో జ్ఞాపికలను అందించి సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు యం ఉమా, వివేక్ సింధు మాట్లాడుతూ మానవ సమాజంలో మహిళలది ప్రారంభ దశ నుండి ఇప్పటివరకు మానవ పురోగతికి, సమాజ అభివృద్ధికి మహిళల త్యాగం చాలా గొప్పదని, కానీ నేడు కంప్యూటర్ కాలంలో కూడా దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా మహిళలపై నిత్యం రకరకాల అఘాయిత్యాలు జరుగుతున్నాయని ప్రతి 30 సెకండ్లకు ఒక మహిళపై ఏదో ఒక అఘాయిత్యం జరగడం దారుణమని, ఎన్ని చట్టాలు తెచ్చిన వాటి అమలులో పాలకులు సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోకపోవడం వలన ఇంకా ఇలాంటి ఘటనలు పునరావృతం కావడానికి కారణమవుతున్నాయని, పాలకులు, ప్రభుత్వాలు మహిళా సాధికారిక సాధిస్తామని, మహిళలను అన్ని రంగాల్లో పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తామని, మహిళలపై జరుగుతున్న రకరకాల నేరాలను అరికట్టేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటనలలో, సోషల్ మీడియాలో ప్రగల్భాలు పలుకుతున్నారే తప్ప ఆచరణలో మహిళలకు భద్రత కల్పించడంలో మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రయత్నించడంలో పూర్తిగా విఫలమవుతున్నారన్నారు.ఈ సదస్సు కు మరో ముఖ్యఅతిథులుగా భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు హాజరయ్యారు.సదస్సులో తెలంగాణ ప్రజానాట్యమండలి కళాకారుల సంఘం జిల్లా నాయకులు: నిమ్మల రాంబాబు భాషా (జూనియర్ గద్దర్), కేలోత్ కృష్ణ, అల్లి వెంకటేశ్వర్లు, హెచ్ వెంకన్న, కొత్తపల్లి రామారావు,తాటి నాగరాజు మహిళల త్యాగాన్ని కీర్తిస్తూ చైతన్య గీతాలు ఆలపించారు.ఈ కార్యక్రమంలో. మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వై ప్రభావతి మహిళా సమాఖ్య జిల్లా, మండల నాయకురాలు ఈశ్వరమ్మ, రేగు హేమలత, శాంతి, పగిడిపల్లి ఆదిలక్ష్మి, హెలినా, సోనారీ, బి రమణ, సర్పంచులు సోడే వెంకటరమణ, వజ్జా కృష్ణవేణి, జర్పుల సంధ్య, బి సరస్వతి, భూక్య ఝాన్సీ, నిషా రాణి.అజ్మీరా మహేశ్వరి,బాణోత్ లక్ష్మి,పాల్వంచ 35వ డివిజన్ కార్పొరేటర్ నామ కీర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-గుండాల మండల కేంద్రంలో ఆదివారం ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ గుండాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మహిళలను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు, వాసవి క్లబ్ క్లబ్ అధ్యక్షులు మానాల శ్రావణ్ కుమార్, వాసవి క్లబ్ కోశాధికారి తవిడి శెట్టి రాంబాబు, తుడుం దెబ్బ మండల అధ్యక్షులు గోవింద నరసింహారావు, పూనెం శ్రీను, లింగగూడెం సర్పంచ్ చింతా వెంకటేశ్వర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి- జిల్లా కలెక్టర్ అంకిత్



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్) -నేడు కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు.ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణపై అవగాహన పెంచాలి

**- అదనపు కలెక్టర్ విద్యా చందన**



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)-ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో గ్రామీణ ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ వ్యర్థాల నిర్వహణపై ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన తెలిపారు.ఈ సందర్భంగా ఆమె ఆదివారం చుంచుపల్లి మండలం నందతండా గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్‌ను సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న కార్యకలాపాలను పరిశీలించారు.గ్రామంలో ఉత్పత్తి అయ్యే ప్లాస్టిక్ వ్యర్థాలను సక్రమంగా సేకరించి శుద్ధి చేసి వినియోగించే విధానంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ స్థాయిలో వ్యర్థాల వర్గీకరణ, సేకరణ, నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.అనంతరం సుజాతనగర్ మండలం సీతంపేటబంజారా గ్రామపంచాయతీలో స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామస్థులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంటిలో తడి వ్యర్థాలు , పొడి వ్యర్థాలు వేర్వేరుగా వర్గీకరించి ఇవ్వడం ద్వారా గ్రామాలు పరిశుభ్రంగా ఉండటానికి సహకరించాలని ప్రజలకు సూచించారు. వ్యర్థాలను సరైన విధంగా వేరు చేయడం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యకరమైన జీవన విధానం సాధ్యమవుతుందని తెలిపారు.స్వయం సహాయక సంఘాల మహిళలు గ్రామ స్థాయిలో పరిశుభ్రత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె కోరారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, వ్యర్థాలను సరైన పద్ధతిలో నిర్వహించడం ద్వారా గ్రామాలను పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా మార్చుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎల్‌పీఓ, స్వచ్ఛ భారత్ మిషన్ కన్సల్టెంట్, సంబంధిత ఎంపీడీవోలు, గ్రామ సర్పంచులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా కూలీలను సన్మానించిన డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళల పట్ల గౌరవం, ప్రేమాభిమానాలను వ్యక్తం చేస్తూ ప్రముఖ వైద్యుడు డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ మహిళా కూలీలను ప్రత్యేకంగా సన్మానించారు. ఖమ్మం సమీపంలోని పెద్దగోపతి గ్రామం దగ్గర మిరప తోటలో కూలీ పనులు చేస్తున్న మహిళలను మార్గమధ్యలో చూసిన డాక్టర్ రాజశేఖర్ గౌడ్ వారిని ఆప్యాయంగా పలకరించారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా వారి కృషిని అభినందిస్తూ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు. కుటుంబాన్ని, వ్యవసాయాన్ని, సమాజాన్ని ముందుకు నడిపే శక్తి మహిళలదేనని అన్నారు. ఎండ వేడిలోనూ కష్టపడి వ్యవసాయ పనులు చేస్తూ కుటుంబాలను పోషిస్తున్న మహిళా కూలీల సేవలు అభినందనీయమని తెలిపారు. మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, మహిళలకు సమాన అవకాశాలు కల్పిస్తే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. మహిళలను గౌరవిస్తూ వారికి సన్మానం చేయడం ద్వారా మహిళా దినోత్సవాన్ని అర్థవంతంగా జరుపుకున్నామని అన్నారు. అకస్మాత్తుగా వచ్చిన ఈ సత్కారం పట్ల మహిళలు ఆనందం వ్యక్తం చేస్తూ డాక్టర్ రాజశేఖర్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.




# మగువలకు ‘మాధురి’మ.. మమతల అభయగరిమ!

## – పాలేరు నుంచి మధిర వరకు మంత్రి పొంగులేటి సతీమణి ఆత్మీయ పర్యటన








**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ప్రతి ఆడబిడ్డ ఆత్మగౌరవంతో ఎదిగినప్పుడే నవ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సతీమణి శ్రీమతి పొంగులేటి మాధురి రెడ్డి అన్నారు. ఆదివారం ఆమె పాలేరు, ఖమ్మం, మధిర నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటన చేశారు.

### ఆత్మీయ పలకరింపు

నేలకొండపల్లి మండలం పైనంపల్లిలో ఐకేపీ మహిళలు, ఆశా వర్కర్లతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో నాయకత్వ బాధ్యతలు చేపట్టాలని, ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటుతో ఆర్థికంగా నిలదొక్కుకోవాలని కోరారు. అనంతరం ఖమ్మం టీఎన్జీఓస్ భవన్‌లో మహిళా ఉద్యోగుల సేవలను కొనియాడారు.

### శుభకార్యాల్లో ఆశీస్సులు

పర్యటనలో భాగంగా ఆమె పలు వివాహ వేడుకలకు హాజరై వధూవరులను దీవించారు. పైనంపల్లిలో మారగాని ఉపేందర్ గౌడ్ కుమారుడి వివాహం, ఏదులాపురంలో ఓరుగంటి పిచ్చిరెడ్డి కుమారుడి వివాహం, యర్ర ఉపేందర్ రెడ్డి కుమారుడి రిసెప్షన్, ఖమ్మంలో బండి శ్రీనివాసరావు కుమారుడి వివాహ వేడుకలకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. మోహన్ రెడ్డి గృహ ప్రవేశ వేడుకకు హాజరయ్యారు. అలాగే ఎర్రుపాలెం మండలం వెంకటాపురంలో బొగ్గుల నరేంద్ర రెడ్డి కుమారుడి అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని దీవించారు.

### బాధిత కుటుంబాలకు భరోసా

బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామంలో గడ్డం శివనాగిరెడ్డి కుటుంబ సభ్యులను మాధురి రెడ్డి పరామర్శించి ధైర్యం చెప్పారు. “ఏ కష్టం వచ్చినా మేమున్నామనే నమ్మకంతో ఉండండి.. మంత్రి పొంగులేటి మీకు ఎల్లవేళలా అండగా ఉంటారు” అని భరోసా ఇచ్చారు. పర్యటన పొడవునా మంత్రి సతీమణిని మహిళలు ఆత్మీయంగా ఆహ్వానించి అభినందనలు తెలిపారు.




# మాదారం గ్రామంలో విస్తృత పర్యటన చేసిన సింగరేణి మండల పరిషత్ అధికారి..

## – శ్రీనివాసరావు సంధులు గొందులు మూడు గంటల పాటు కలియతిరిగిన ఎంపీడీవో.. శ్రీనివాసరావు

## –99 రోజుల ప్రజా పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందాలు ఎంపీడీవో

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి మార్చి8ఊ సింగరేణి మండల పరిధిలోని మాధారం గ్రామ పంచాయతీలో మండల పరిషత్ అధికారి విస్తృత పర్యటనలు చేశాను. 99 రోజుల ప్రజా పాలనలో జరగాలని ఎంపీడీవో గ్రామ ప్రజలకు పారిశుద్ధ్య కార్మికులకు ఆయన సూచించారు. మాదారం సర్పంచ్‌తో పాటు మండల ఉన్నంత అధికారి ఎంపీడీవో పంచాయతీ సెక్రెటరీ విజయ్ పారబట్టి పనిచేసిన వైనం, మాదారం సర్పంచ్ దంపతులు అజ్మీర ఉమానరేష్ ని ప్రత్యేకంగా అభినందనలు తెలిపిన ఎంపీడీవో. సెలవు దినంలో సైతం మండల ఉన్నత అధికారి ఎంపీడీవో శ్రీనివాసరావు విశ్రుత పర్యటన నేపథ్యంలో మాదారం గ్రామ సర్పంచ్ అజ్మీర ఉమ నరేష్ ఉప సర్పంచ్ బానోత్ మంగల సౌందర్య నగేష్ భానోత్ కోటేష్ నగేష్ వాకుడోత్ వీరన్న పాల్తియా వెంకన్న బర్మావత్ గోవిందు పాప బర్మాత్ వీరు ఎంపీడివో సేవల్ని కొనియాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ అధికారులు గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎం.పీ. ఓ అవగాహన కార్యక్రమం

## -మండల పంచాయతీ అధికారి కొండపల్లి శ్రీదేవికి ఘన సన్మానం

## – ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామం

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ మార్చి 09:**

ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల పంచాయతీ అధికారిని కొండపల్లి శ్రీదేవి మరియు వార్డ్ మెంబర్లను, అంగన్వాడీలను, ఆశ వర్కర్లను, గ్రామ సమైక్యలను, గ్రామ దీపికలను, పారిశుద్ధ్య కార్మికులను రూరల్ మండలం మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు బండి జగదీష్, సర్పంచ్ బండి సతీష్, ఉప సర్పంచ్ షేక్ దావూద్, పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్ ,వార్డు మెంబర్లు చింతమల్ల సుధీర్, కందుల భాస్కర్,గుండె తిరుపయ్య గ్రామ పెద్దలు పప్పుల వెంకటరమణ,బండి రవి, జర్నలిస్టు వేణుగోపాల్ తదితరులు ఘనంగా సన్మానించడం జరిగింది.




అనంతరం ఎం.పి.ఓ శ్రీదేవి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో చెత్తను వేరుచేయటంపై అవగాహన కల్పిస్తూ వారితోపాటు వీధులను శుభ్రపరిచి ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో గ్రామస్థులు అందరూ భాగస్వాములు కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యూ ఎస్ ఎ ఈ,వార్డు మెంబర్లు విజయ,తంగెళ్లపల్లి నారాయణమ్మ,అరికట్ల జ్యోతి, గ్రామ దీపిక విజయ, కోడిరెక్క విజేత,అంగన్వాడీ భాగ్యలక్ష్మి, ఆశా వర్కర్లు తిరపమ్మ,సుజాత,పారిశుద్ధ్య కార్మికులు ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్లకు దోచిపెడుతున్న కేంద్ర ప్రభుత్వం

## పేద ప్రజలపై పన్నుల భారం.



ఎరుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వంటగ్యాస్ ధరలను భారీగా పెంచి ప్రజలపై భారీ భారాన్ని మోపి కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఎర్రుపాలెం మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో గల సిపిఎం పార్టీ స్థూపం వద్ద గ్యాస్ బండతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్ పై 60 రూపాయలను వాణిజ్య అవసరాలకు ఉపయోగించే సిలిండర్ పై 115 రూపాయలు మేర ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరుస్తుందని విమర్శించారు. ప్రస్తుత పరిస్థితుల్లో నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని గ్యాస్ ధరలు పెంచి పేద మధ్యతరగతి కుటుంబాలపై అదనపు భారాన్ని మోపిందని విమర్శిం చారు. పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లమోతు హనుమంతరావు, గామాసు జోగయ్య, గొర్రాజు రాములు, కూడెల్లి నాగేశ్వరరావు, వేముల వెంకటేశ్వరరావు, సామ్రాజ్యం, వీరంకి శ్రీనివాసరావు, దూదిగం బసవయ్య, కోలా రాములు, సగ్గుర్తి వెంకటకృష్ణ పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవం వేడుకలు



ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్



ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రం నారీ శక్తి మరియు ఉగాది పురస్కారాలు కార్యక్రమంలో సాంస్కృతి కార్యక్రమంలో చిన్నారుల భరతనాట్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది రాయల్ సక్సెస్ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ స్వరమాధురి కల్చర్స్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో సెక్రెటరీ లక్ష్మీ ప్రసన్న తెలంగాణ చీఫ్ కో ఆర్గనైజేషన్ ఈసంపల్లి నాగేష్ మాట్లాడుతూ అందరికీ మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలుపుతూ తెలంగాణ చీఫ్ కో ఆర్గనైజేషన్ వారు మహిళా దినోత్సవ సందర్భంగా అవార్డు విజేతలకు అవార్డులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్దలు తెలంగాణ ప్రజా జీవన పార్టీ అధ్యక్షులు చుండు శోభన్ బాబు, ఖమ్మం కళాపరిషత్ అధ్యక్షులు నాగవత్తి రవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో విజేతలు మరియు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## తెలంగాణ ఎన్జీవోస్ (TNGOs) ఫంక్షన్ హాల్‌లో

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్

ఖమ్మం నగరంలోని ఎణాం కాలనీ లో ఉన్న తెలంగాణ ఎన్జీవోస్ (TNGOs) ఫంక్షన్ హాల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగ సంఘాల నేతలు, మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన: కార్యక్రమాన్ని ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి పొంగులేటి మాధురి స్థానిక కార్పోరేటర్ మిక్కిలినేని మంజుల,టీజీఈజెఎసి రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొణిదేన శ్రీనివాస్ ట్రెజరర్ వలపు వెంకన్న,రాష్ట్ర కార్యదర్శి జైపాల్, యర్రా రమేష్ శ్రీకాంత్ మహిళా విభాగం నాయకులు లలిత కుమారి, రాధికా రెడ్డి, విజయ, మృదుల,సుబ్బమ్మ లావణ్య, శ్రావణి, పద్మ, రాంబాయి సంఘం ముఖ్య నేతలు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మహిళా శక్తికి గుర్తింపు: సమాజ అభివృద్ధిలో మరియు పరిపాలనలో మహిళా ఉద్యోగులు పోషిస్తున్న కీలక పాత్రను ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. కార్యాలయాల్లో మహిళలకు ఎదురవుతున్న సవాళ్లు మరియు వారి హక్కుల గురించి చర్చించారు. సాంస్కృతిక



ప్రదర్శనలు: వేడుకల్లో భాగంగా మహిళా ఉద్యోగులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

సన్మానాలు: వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా ఉద్యోగులను సంఘం నేతలు ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు.మేయర్ నీరజ మాట్లాడుతూ, మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని, పని ప్రదేశాల్లో వారికి మరింత భద్రత మరియు సౌకర్యాలు కల్పించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని హామీ ఇచ్చారు. ఈ వేడుకలో ఎచ్+రాం మహిళా విభాగం ప్రతినిధులు, వివిధ శాఖల మహిళా ఉద్యోగులు మరియు సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇన్సూరెన్స్ డబ్బులు కోసం వ్యక్తి హత్య.... ఆపై దారుణం!

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ మార్చ్ 09 :

ఇన్సూరెన్స్ డబ్బులు కోసం ఓ వ్యక్తిని పన్నాగం పన్ని హత్య చేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించిన ఘటన వెలుగులోకి వచ్చింది. మొదట ఈ ఘటనను ప్రమాదంగా భావించినా రూరల్ పోలీసులు దర్యాప్తు చేపట్టగా అసలు నిజాలు బయటపడ్డాయి. ఈ మేరకు ఆదివారం రూరల్ పోలీస్ స్టేషన్‌లో వివరాలను రూరల్ సీఐ ముష్క రాజు వెల్లడించారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం నగరం గాంధీనగర్‌కు చెందిన చాగంటి రవి(55) పెయింటర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. వరుసకు బావమరిది అయిన ఖమ్మంకు చెందిన దేశబోయిన శ్రీనివాస్, స్నేహితులు బోగి రాజ్ కుమార్, జోగి వెంకటేష్, చాగంటి ప్రశాంతిలు రవి పేరు మీద రూ.66 లక్షల బీమా చేయించారు.అ బీమా సొమ్ము, మృతుడికి ఉన్న ఏర్టిగా కార్‌ను కాజేసేందుకు పై నిందితులు పథకం వేశారు. ఈ పథకంలో భాగంగానే ఈ నెల 2న రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో దేశబోయిన శ్రీనివాస్ అనే వ్యక్తి(వరుసకు బావమ్మర్ది ) పథకం ప్రకారం తన ఆటోలో మందు తాగుదాం అని మృతుడు రవిని బయటకు తీసుకెళ్లి అందరూ కలిసి మద్యం తాగి రూరల్ మండలం ఎం. వెంకటయ్యపాలెం శివారులో రవిని దింపి ఖమ్మం వైపు వెళ్లిపోయారు. ఆ సమయంలో మద్యం మత్తులో ఉన్న మృతుడు చాగంటి రవి ఏమి తోచక ఎం.వెంకటయ్యపాలెం గ్రామం వైపు నడుచుకుంటూ వెళ్తుండగా వెంకటేష్‌కి చెందిన కారును నిందితుడు జోగి రాజ్ కుమార్



వేగంగా నడుపుతూ వెనుక నుంచి ఢీ కొట్టి హత్య చేశారు. హత్య జరిగిన అనంతరం నిందితులు కారును మండలంలోని తనగంపాడు గ్రామంలోని వెంకటేష్ మిత్రుడైన దంచినాల సురేష్ ఇంటి వద్ద యాక్సిడెంట్ అయ్యిందని తరువాత తీసుకెళ్తా అ కావర్తో కప్పి దాచారు. అదేవిధంగా నిందితులు ఉపయోగించిన ఆటో వాహనాన్ని కూడా పోలీసులు స్వాధీన పర్చుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసుల సమక్షంలో కారు, ఆటో వాహనాలు, నిందితుల సెల్ ఫోన్లు స్వాధీనపరుచుకున్నారు ఈ కేసులో నిందితులను అరెస్టు చేసి, చట్ట ప్రకారం రిమాండ్ కు తరలించి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. ఈ కేసును త్వరితగతిన విచారణ చేసి నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులను సిబ్బందిని సీఐ అభినందించారు.

# "ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక " ఏదులాపురం మున్సిపాలిటీ 99 రోజుల కార్యక్రమం




ఏదులాపురం మున్సిపాలిటీ సూర్య మేజర్ న్యూస్ మార్చి 09 :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే నిర్వహించబడుతున్న "ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక "99 రోజుల కార్యక్రమం లో భాగంగా 08.03.2026 ఆదివారం రోజున అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 4 వార్డులలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ , సంబంధిత వార్డు కౌన్సిలర్లు మరియు వార్డు ప్రజలు మునిసిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో చెత్తను వేరుచేయటంపై అవగాహన కల్పిస్తూ వారితోపాటు



వీధులను శుభ్రపరిచి ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో మహిళా దినోత్సవ సందర్భంగా 6 వ వార్డులో కౌన్సిలర్ శివ దేవి ఆధ్వర్యంలో వార్డుకు సంబంధించిన పారిశుధ్య మహిళా ఉద్యోగులని సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునిసిపల్ కమిషనర్ ఎండి. మునవర్ అలీ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జవాన్ హసేన్, పారిశుద్ధ్య కార్మికులు, మున్సిపాలిటీ ప్రజలు పాల్గొన్నారు..

# మహిళలకు సమాన హక్కులు, సమాన న్యాయం ప్రతిచోట ఉండాలి








**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్, మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు టీజీవో భవన్ నందు ఆదివారంఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు, టీజీఈజెఎసి సెక్రటరీ జనరల్, స్థానిక కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ కార్యక్రమానికి పి సుధారాణి టిజిఓ మహిళా కార్యదర్శి అధ్యక్షత వహించి, కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, ఈ ఏడాది ఐక్యరాజ్యసమితి ప్రకటించిన హక్కులు, న్యాయం, కార్యాచరణ, అందరు మహిళలు, బాలికల కోసం అనే థీమ్‌తో పాటు, అంతర్జాతీయంగా "గివ్ టు గెయిన్" అనే ప్రచారంతో మహిళా సాధికారతకు కొత్త అర్థాన్ని ఇవ్వాలన్నారు.ఏలూరు శ్రీనివాస రావు మాట్లాడుతూ, కేవలం వేడుకలు జరుపుకోవడమే కాకుండా, మహిళలకు సమాన వేతనం, విద్య మరియు రక్షణ కల్పించడమే ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశమని, మహిళలు ఆర్థికంగా స్థిరపడినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని వివరించారు.స్థానిక కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల మాట్లాడుతూ,నేటి మహిళా దినోత్సవం కేవలం ఒక రోజు కార్యక్రమం కాకుండా, ప్రతి మహిళా తన హక్కుల కోసం, న్యాయం కోసం నిరంతరం పోరాడే స్ఫూర్తినిచ్చే రోజు మహిళా దినోత్సవం అభిప్రాయపడ్డారు. జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని కార్యాలయాలలో కూడా మహిళలకు సమానా హక్కులు కల్పించాలని జిల్లాలో మహిళలు అన్ని రంగాలలో సగభాగాన్ని కలిగి ఉన్నారని అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో మహిళా అధికారులకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. మహిళా దినోత్సవ కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం శ్రీ సత్య సాయి మహిళ వృద్ధాశ్రయంలో మహిళలకు పండ్ల పంపిణీ నిర్వహించి అన్నదాన కార్యక్రమం ఏలూరి శ్రీనివాసరావుతో నిర్వహించటం జరిగింది. భోజనం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో అధిక సంఖ్యలో మహిళా అధికారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీజీవో జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు, కార్యదర్శి మోదుగు వేలాద్రి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేషు ప్రసాద్, హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి. విజయ్ కుమార్, కోశాధికారి సూరంపల్లి రాంబాబు, టీజీవో మహిళ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎన్. విజయ కుమారి, ప్రిన్సిపల్స్ అసోసియేషన్ నవీన జ్యోతి, మహిళ గెజిటెడ్ అధికారులు డాక్టర్ పి. అనిత, డాక్టర్ డి. సుజాత, లెక్చరర్ సంఘం అధ్యక్షురాలు ప్రమీల, చంద్రకళ, రాధా, లలిత, అగ్రికల్చర్ ఆఫీసర్స్ అరుణకుమారి, అరుణ జ్యోతి, తార, ట్రెజరీ గెజిటెడ్ అధికారులు మంజుల, శారద, లావణ్య, రమ, నిర్మల, సాజిద, కవిత, వి. రమ, లలిత, విజయలక్ష్మి, షహీన్, నాగమణి, శిరీష, నాలుగో తరగతి జిల్లా అధ్యక్షులు బిక్కు నాయక్, డ్రైవర్ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పి. పుల్లయ్య, మున్సిపల్ సంఘ అధ్యక్షులు సుధాకర్, భాస్కర్ మోదుగు వెంకటేశ్వర్లు, మల్లయ్య, కృష్ణార్జునరావ్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ తో గర్భాశయ క్యాన్సర్ నివారణ...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-తల్లితండ్రుల ఆమోదంతో కౌమార దశ బాలికలకు హెచ్.పి.వి. టీకా,-దేశ, విదేశాల్లో నర్సింగ్ విద్యార్థినులకు మంచి డిమాండ్,-హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్**







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ తో మహిళలకు గర్భాశయ క్యాన్సర్ రాకుండా నివారించవచ్చని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.ఖమ్మం జనరల్ ఆసుపత్రి లోని రేడియాలజీ హబ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలుపుతూ, మహిళలకు వచ్చే గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం వ్యాక్సిన్ వచ్చిందని అన్నారు. కౌమార బాలికలకు హెచ్. పీ.వి. టీకా అందించడం ద్వారా భవిష్యత్తులో వచ్చే గర్భాశయ క్యాన్సర్ ను కట్టడి చేసే అవకాశం ఉంటుందని, ఒకే మోతాదులో ఇవ్వనున్న హెచ్.పి.వి. టీకా గర్భాశయ క్యాన్సర్ నుండి రక్షణ కల్పించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని, టీకా సురక్షితమైనదని, ఖమ్మం జిల్లాలో ఉన్న బాలికలకు తల్లిదండ్రుల ఆమోదంతో ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా హెచ్.పీ.వి. టీకా వేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. హెచ్.పీ.వి. టీకా వేసుకోవడం వల్ల కలిగే లాభాలను తల్లిదండ్రులకు విస్తృతంగా వివరించి, అధిక సంఖ్యలో బాలికలకు టీకా అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ వైద్య అధికారులను ఆదేశించారు. అనంతరం బిఎస్సీ నర్సింగ్ విద్యార్థినులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, హెల్త్ కేర్ లో నర్సులకు ప్రస్తుతం బాగా డిమాండ్ ఉందని తెలిపారు. ఆసుపత్రిలో పని చేసే అవకాశాలు మాత్రమే కాకుండా మన దేశంలో రోజు రోజుకు వృద్ధులను చూసుకునేందుకు నర్సుల అవసరం పెరుగుతోందని అన్నారు.

బీఎస్సీ నర్సింగ్ కోర్సు విజయవంతంగా పూర్తి చేయడం ద్వారా మన దేశంలోనే కాకుండా విదేశాలలో కూడా అనేక అవకాశాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. చదువుకునే సమయంలో ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో నర్సులు కొంత కాలం పని చేయడం వల్ల వారికి మంచి అనుభవం కలుగుతుందని, గ్రామీణ ప్రాంతంలో పరిస్థితులు గురించి అవగాహన పొంది భవిష్య త్తులో విధుల నిర్వహణ సమయంలో మెరుగ్గా పనిచేయగలుగుతారని తెలి పారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్, ఆర్ఎంఓ డా. రాంబాబు, డా. రాజేంద్రప్రసాద్, వైద్య అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# మహిళా పోలీస్ కానిస్టేబుళ్లను సత్కరించిన అడిషనల్ డీసీపీ

**-సమాజ భద్రత, చట్ట పరిరక్షణలో మహిళా పోలీసుల పాత్ర అభినందనీయమని అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం అన్నారు.**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పోలీస్ స్టేషన్ లోని మహిళా పోలీస్ కానిస్టేబుల్స్ ,అధికారుల సేవలను గుర్తించి, వారి ధైర్యసాహసాలను ప్రశంసిస్తూ.. శాలువాలు, జ్ఞాపికలతో అడిషనల్ డీసీపీ ఘనంగా సత్కరించారు. పోలీస్ శాఖలో మహిళల భాగస్వామ్యాన్ని, వారి అంకితభావాన్ని ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. పోలీస్ శాఖలో మహిళా సిబ్బంది సేవలు అద్భుతంగా ఉన్నాయని, అన్ని కేసుల్లో సమయస్ఫూర్తిని ప్రదర్శిస్తూ.. ఫ్యామిలీ కౌన్సెలింగ్ చేసి భార్యాభర్తలను ఒక్కటి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, ఎస్సై, సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుండి 14 వరకు ఆరు రోజులపాటు మినీ సరస్ మేళా...

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

నేటి నుండి ఈ నెల 14 వరకు ఆరు రోజుల పాటు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, నాబార్డ్ సంయుక్తంగా మినీ సరస్ మేళా ను నిర్వహించనున్నాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆరు రోజులపాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా లోని స్వయం సహాయక సంఘాల సభ్యులతో తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 9 గంటల వరకు ఇల్లందు క్రాస్ రోడ్ టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ వెనుక కూరగాయల మార్కెట్ ప్రక్కన ఉన్న హెల్త్ మార్కెట్ లో ఇట్టి మినీ సరస్ మేళా ను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ అన్నారు.మినీ సరస్ మేళా ను జిల్లాలో ఉన్న ప్రతి ఒక్కరూ సందర్శించి, స్వయం సహాయక సంఘాల సభ్యుల ఉత్పత్తులను కొని, వారిని ప్రోత్సహించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మహిళలదే సమాజాభివృద్ధిలో కీలక పాత్ర...

**-వైడిఓ,ఎన్జీవో మేనేజర్ పొన్న నాగరాజు..**

**-ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు...**

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**

మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని వైడిఓ ఎన్జీవో మేనేజర్ పొన్న నాగరాజు అన్నారు.ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మండల పరిధిలోని తొట్టి పంపు పంచాయతీ గ్రామంలో ఐటిసి- ఎమ్మెస్కే- వైడిఓ- ఎన్జీవో ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ వారు సర్పంచ్ సున్నం సంఘవి ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ చేసి మహిళా హక్కులపై అవగాహన కల్పించారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని సర్పంచ్ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించడం వలన కుటుంబం, గ్రామం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, ప్రస్తుతం ఉన్న సమాజంలో



మహిళలు అబలలు కాదు సభలలు అని తెలియజేశారని, శ్రీ లేకపోతే మానవ మనగాడే లేదని, ఆడపిల్లలను మగపిల్లలతో సమానంగా పెంచాలని , అప్పుడే ఆడబిడ్డలకు ఉన్నత ఉద్యోగాలు చేసే అవకాశాలు వస్తాయని, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, సంస్థ సిబ్బంది సత్యనారాయణ, నరేష్, పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించాలి

**-పంచాయతీరాజ్ అధికారి షేక్ సబ్నా**

**-తడి - పొడి చెత్త పై అవగాహన**

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**

గ్రామాలు చెత్త రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించాలని మండల పంచాయతీరాజ్ అధికారి షేక్ సబ్నా అన్నారు. మండలంలో జరుగుతున్న ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం పరిసరాలు పరిశుభ్రత, తడి పొడి చెత్త పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అబ్బుగూడెం గ్రామంలో మండల పంచాయతీరాజ్ అధికారి పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లో గతంలో తడి పొడి చెత్త డబ్బాలను పంపిణీ చేశామని, ప్రజలు ఆ డబ్బాలలో చెత్తను వేరువేరుగా వేయాలని, తడి చెత్తతో కంపోస్ట్ ఎరువు తయారు చేసి మొక్కలకు ఎరువుగా ఉపయోగించవచ్చని, పొడి చెత్త తో రీసైక్లింగ్ ప్రక్రియ ద్వారా ఉపయోగించవచ్చని అవగాహన



కల్పించారు. గ్రామాల్లో ఉన్న మంచినీటి సరఫరా పైపుల రిపేర్లు, సైడ్ డ్రైనేజీల శుభ్రత జరిపించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్, కురం రాములు, ఉప సర్పంచ్ కర్రి వెంకటేశ్వరావు, కార్యదర్శి శాంతి, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు కొత్తూరు వెంకటేశ్వరావు, నాగేశ్వరావు, పలు శాఖల సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవ సందర్భంగా జడ్జి భవానీని సన్మానించిన

**లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఉమామహేశ్వరరావు.**

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) -**





అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక కోర్టు ఆవరణంలో స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అంకత ఉమామహేశ్వరరావు నేతృత్వంలో కోర్టు జడ్జి భవానీని పూలమాలలతో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉమామహేశ్వరావు మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అత్యంత ఉన్నతమైన స్థానాలలో ఉన్నారని దానికి నిదర్శనమే కోర్టు జడ్జి భవాని అని అన్నారు. సృష్టిలో ప్రధాన స్థానం వహించే తల్లి జన్మనిస్తే సృష్టిని బుధస్కందాలపై నడిపించేది కూడా మహిళ అని ఆయన అన్నారు. మదర్ తెరిసా నేర్పిన చక్కటి సేవా భావాన్ని, ఓర్పును కలిగి మహిళా సమాజం ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ క్రమంలోనే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వారి వారి విధులలో వన్నె తెస్తున్న మహిళా న్యాయవాధి గొంది సంధ్య, మహిళా మండలి అధ్యక్షురాలు షేక్ జాన్ బి, ప్రభుత్వ ఆసుపత్రి నర్స్ ఎలికే కవిత, తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న స్వప్న రెడ్డి, లను ఘనంగా పూలమాలలతో శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రోగ్రాం కన్వీనర్ దారా యుగంధర్, లయన్స్ క్లబ్ బాధ్యులు రాచూరి వేణుగోపాలరావు లక్ష్మీ దంపతులు, గ్రామపంచాయతీ వార్డు సభ్యురాలు పసుమర్తి కుసుమ రామభద్రం, దంపతులు తదితర లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళలు అని రంగాల్లో రాణించాలి

**: ఏదులాపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ మార్చ్ 09 :**

మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఏదులాపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు కలిసి చైర్మన్ కి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు . మహిళలు రాజకీయాల్లోనూ రాణిస్తున్నారని కొనియాడారు. కుటుంబాన్ని చక్కబెట్టటంలో మహిళల పాత్ర కీలకమని చెప్పారు. ప్రతి మహిళా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 22 వార్డ్ కౌన్సిలర్ వెంకట్ రెడ్డి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు తోట చిన్న వెంక రెడ్డి , వెంపటి రవి , నాగటి నరేష్ , తిరుమల ప్రసాద్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

# మొండికుంట పంచాయతీని సందర్శించిన డిపిఓ సుధీర్

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-**



మండలపరిధిలోని మొండికుంట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న డంపింగ్ యార్డ్‌ను జిల్లా పంచాయతీ అధికారి సుధీర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ జరుగుతున్న చెత్త నిర్వహణ విధానాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో సేకరించే చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేయాలని, తడి చెత్తతో వర్మీ కంపోస్ట్ తయారు చేసి గ్రామంలోని మొక్కలు, పచ్చదన అభివృద్ధికి వినియోగించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెత్త నిర్వహణను సమర్థంగా చేపట్టాలని తెలిపారు.ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు గత నాలుగు నెలల నుండి నెలలుగా జీతభత్యాలు అందడం లేదని డిపిఓ సుధీర్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యను త్వరలోనే పరిశీలించి పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి సంధ్య, పాలకవర్గ సభ్యులు రామిడి, సాంబరెడ్డి, రామగిరి శశిరేఖ, మూతి రమణి, కొల్లు మంగమ్మ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యారంగానికి 20% నిధులు కేటాయించాలి

**- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్**

**-అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు సందర్భంగా మహిళలకు సన్మానం**



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో విచారంగానికి అధిక నిధులు కేటాయించాలని ఖమ్మం జిల్లా న్యాయవాదులు, విద్యావేత్తలు ,డాక్టర్సు ,విద్యార్థి సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ఖమ్మం ఐఎంఏ ఫంక్షన్ హాల్ లో సాదిక్ ఫౌండేషన్ హైకోర్టు న్యాయవాది సాదిక్ ఆధ్వర్యంలో జరిగిన విద్య రంగానికి నిధులు కేటాయింపు అంశంపై జరిగిన సమావేశంలో పలువురు వక్తలు ప్రసంగించారు. సామాజిక ఆర్థిక అభివృద్ధి సాధించాలంటే విద్య ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. పాలకుల నిర్లక్ష్యంతో నిధులు తక్కువ కేటాయించడంతో ఇప్పటివరకు విచారంగంలో వెనుకపాడు తనం కనిపిస్తుందని వారన్నారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని వారన్నారు. విచారంగం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్ కాలంలో భారీ ఎత్తున ఉద్యమాలు చేపట్టాలని అందుకు ఐక్యకార్యాచరణ కలిసి రావాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలు ప్రముఖ సామాజిక వేత్త డాక్టర్ ఎంఎఫ్ గోపీనాథ్, స్త్రీ వైద్య నిపుణులు రెహానా బేగం, విద్యావేత్తలు కే విజయలక్ష్మి, విజయ్ కుమారి, మిస్ ఇండియా రన్నర్ పరహా , న్యాయవాదులు సాదిక్ యువజన సంఘ నేతలు చింతల్ రమేష్ ,విద్యార్థి సంఘ నేతలు జమ్మి అశోక్, మంద సురేష్, ప్రముఖ మేధావులు ఉన్నారు..

# దేశ ప్రగతిలో స్త్రీల పాత్ర కీలకం

**- ప్రతి మహిళ శక్తికి ప్రతిరూపమే.**

**- సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ.**

**- సత్తుపల్లి డిపోలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

దేశ ప్రగతిలో స్త్రీల పాత్ర కీలకమని, మహిళలే మహా శక్తివంతులు అని సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి డిపోలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డల విజయాలు ఎందరికో ఆదర్శమని, కష్టాలను అధిగమించి విజయాలు సాధించే శక్తి మహిళలకు ఉంటుంది అని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సత్తుపల్లి సిడిపిఓ మెహ్రూన్నీసా బేగం మాట్లాడుతూ ఈ సృష్టికి మూలం మహిళలు అని, మహిళలు అనేక రంగాలలో ముందంటున్నారు అని మహిళా శక్తి ప్రపంచానికి తెలిసే విధంగా ప్రతి మహిళ కృషి చేయాలి అని అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు సత్తుపల్లి ఆర్టీసీ గ్యారేజీ ఆవరణలో జరగడం ఆనందదాయకమని అన్నారు. ముందుగా మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. అత్యధిక ఈపికే సాధించిన మహిళా ఉద్యోగులను ఈ సందర్భంగా



దృశ్యాలు వాళ్ళతో ఘనంగా డిపో మేనేజర్ సన్మానించారు. లాయల్ ప్యాసింజర్స్ విభాగంలో గత తొమ్మిది ఏళ్లుగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేస్తున్న ముగ్గురు మహిళా ప్రయాణికులను ఘనంగా సన్మానించి మెమెంటోలు అందజేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ ను కట్ చేసి అందరికి పంచి మహిళలు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ మహిళా సిబ్బంది డాన్సులు వేసి కేరింతలతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డిపో మేనేజర్ గిరిజాల లక్ష్మీనారాయణ, సిడిపిఓ మెహరున్నీససాబేగం, అసిస్టెంట్ మేనేజర్ పి ప్రవీణ్ కుమార్, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ ఎస్ సాహితి, వెల్ఫేర్ బోర్డు సభ్యులు పద్మావతి, సైదిరెడ్డి, డిపో సూపర్వైజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 260 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**-నిందితుల పై సిక్స్ ఏ క్రిమినల్ కేసులు నమోదు**

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మార్చి 8 :**



ఖమ్మం వైపు నుండి కాకినాడ కు ఉదయం రేషన్ బియ్యం లారీ లోడు తోవెళ్తున్న ఏపీ 16 టి వై 5767 నంబర్ గల ఈ లారీలో సమాచారం మేరకు ఈటిఎఫ్ వన్ టీం హైదరాబాద్, కల్లూరు ఎస్ హెచ్ ఓ డి హరిత ప్రయత్నం మేరకు కల్లూరు లో నిర్వహిస్తున్న తనిఖీలలో భాగంగా లారీలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం ను స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు

**: డ్రైవర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి :**

అల్లూరి శ్రీనివాసరావు జగ్గయ్యపేట ఖమ్మం లో గల ఒక వ్యాపారి అయినటువంటి జగదీష్ వీరి ఇరువురు పై సిక్స్ ఏ క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు అట్టి రేషన్ బియ్యాన్ని విచారణ అనంతరం గోడాముకు తరలిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఈటీఎఫ్ టీం ఓ ఎస్ డి అంజయ్య వారి సిబ్బంది ఎస్ హెచ్ ఓ డి హరిత వారి సిబ్బంది సివిల్ సప్లై ఖమ్మం డి టి నాగలక్ష్మి డి టి వి నరేష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం

**- పేదోడికి కాంగ్రెస్ ప్రభుత్వమే అండ**

**-మాజీ కౌన్సిలర్ నాయకులు పాలకుర్తి నాగేశ్వరరావు**



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్ :**

పేదోడి సొంత ఇంటి కల సహకారం చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాలకుర్తి నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లోని 21 వ డివిజన్ లో యెల్లెటి కుమారి , వెంకటేశ్వర్లు ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమం ఆదివారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని పేద బలహీన వర్గాలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అందిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు మాటలతో సరిపెట్టుకుంటే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలోకి తీసుకువస్తుందన్నారు. రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరంలో ఇంటి అద్దెలు చెల్లించాలంటే పేదవానికి అతి కష్టంగా మారిందన్నారు. రోజువారి కూలీతో వస్తున్న



డబ్బులు జీవన ఆధారానికి సరిపోతున్నాయని కిరాయిలు చెల్లించాలంటే అప్పులు చేయాల్సి వస్తుందని ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవానికి సొంతింటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం తీసుకువచ్చి ఎంతోమంది పేద వాళ్ళకి అండగా నిలచిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాలకుర్తి నాగేశ్వరరావు, నాయకులు కట్టా బాలకృష్ణ, వంగ సతీష్, భరతమ్మ, కృష్ణ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలదే సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర

**- హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే , పుర చైర్మన్ కు ఘన సన్మానం**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**





అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాఘమయి ని ,మున్సిపల్ చైర్పర్సన్ ఎం.డి. రిహానా బేగం ను హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, మహిళా సాధికారతకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా జాయింట్ కన్వీనర్ మెరిపే సురేష్, తెలంగాణ స్టేట్ వెల్ఫేర్ సెక్రటరీ ఎస్కే ఖాజా మొహిద్దీన్, తెలంగాణ స్టేట్ ప్రోగ్రామ్ సెక్రటరీ ఎం. గిద్దయ్య, ఖమ్మం జిల్లా జాయింట్ కన్వీనర్ బి. శ్రీనివాసులు, ఖమ్మం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం. సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా నాయకులను సత్కరించడం సంతోషకరమని వారు తెలిపారు.

# పేద ముస్లిం కుటుంబాలకు నిత్యవసర సరుకుల పంపిణీ

**- పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా, మున్సిపల్ చైర్మన్ రెహానా బేగం.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



ఆదివారం జమాతే ఇస్లామి హింద్ సత్తుపల్లి శాఖ వారి ఆధ్వర్యంలో రంజాన్ నెల పురస్కరించుకొని పేద ముస్లిం కుటుంబాలకు నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ , సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ ఎం డి రిహానా బేగం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఈ నెలలోనే క్రిస్టియన్స్ ఉపవాసాలు ఉండటం ఈ నెలలోనే ఉగాది రావడం రంజాన్ ఉపవాసాలు ఉండటం ఇది మన భారతదేశ సంస్కృతి అని, అందరూ కలిసిమెలిసి అందరి పండగలు జరుపు కోవటం చాలా ఆనందంగా ఉందని, పేదల ఇంటిలో కూడా పండగ చేసుకునే విధంగా సరుకులు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ ఎండి రెహానా కమల్ పాషా, వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత వేణు , కౌన్సిలర్లు పరస మానస రాము నసీమా షరీఫ్ , జమాతే ఇస్లామి హింద్ మహిళా విభాగం అధ్యక్షురాలు దౌల తునిసా బేగం, జామే మస్జిద్ అధ్యక్షులు జనాబ్ షేక్ నాయబ్ రసూల్ అల్ మేవా రాష్ట్ర అధ్యక్షులు జనాబ్ ఆదిల్ షరీఫ్ , జమాతే ఇస్లామి హింద్ ఉపాధ్యక్షులు అమీరుద్దీన్, జానీ, నజీర్, మౌలానా షఫీ ,భాషా తదితరులు పాల్గొన్నారు.

# వైరాప్రాథమిక పాఠశాల, నందు ఘనంగా ఫేర్ వెల్ డే వేడుకలు

**వైరా సూర్య ఆర్సి :--**





స్థానిక ప్రాథమిక పాఠశాల, వైరా నందు ఐదవ తరగతి పిల్లలకు ప్రధానోపాధ్యాయులు శ్రీమతి నాగవత్తిని స్వప్న ఆధ్వర్యంలో ఫేర్ వెల్ డే వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో నాలుగవ వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి నిమ్మతోట శ్రావణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బాలబాలికలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. కౌన్సి లర్ శ్రీమతి నిమ్మతోట శ్రావణి కి ఉపాధ్యాయ బృందం చే ఘన సత్కారం జరిగింది. మధ్యాహ్న భోజనాన్ని కౌన్సిలర్ శ్రీమతి నిమ్మతోట శ్రావణి స్వయంగా వడ్డించి, సంతృప్తి వ్యక్తం చేసారు.

# స్త్రీ సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

**– స్త్రీ భూదేవితో సమానం**

**– అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్త్రీ జాతికి పాదాభివందనం,– పార్టీలో వికలాంగుల సెల్ ఏర్పాటుకు కృషి**

**– కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడు**

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**




కాంగ్రెస్ పార్టీ అన్ని వేళలా స్త్రీ సంక్షేమానికి కట్టుబడి ఉందని, స్త్రీ భూదేవితో సమానమని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్త్రీ జాతికి పాదాభివందనం అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని మహిళా వికలాంగురాలతో వారి అధ్యక్షులు భవాని చౌదరి, కాంగ్రెస్ జిల్లా నాయకులు వేల్పుల మురళి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నూతి సత్యనారాయణ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు... మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉందని అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల వలన నేటి ప్రభుత్వం ఆర్థిక పరిస్థితుల కొంత ఆలస్యం మాత్రమే, కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామన్నారు. వికలాంగుల పెన్షన్లు పెంచడానికి ప్రభుత్వానికి గుర్తు చేస్తామని తెలిపారు. జిల్లాలో సుమారు 36 వేల మంది వికలాంగులు ఉన్నారని కాంగ్రెస్ పార్టీ వికలాంగుల కొరకు ప్రత్యేక సెల్ ఏర్పాటుచేసి కమిటీని నియమించి రాజకీయంగా చైతన్యం చేస్తామని హామీ ఇచ్చారు. స్త్రీని గౌరవించడం మన సాంప్రదాయం అన్నారు. స్త్రీ ఓర్పుకు మారుపేరని తెలిపారు. ఎన్ని సమస్యలు వచ్చినా తన కుటుంబాన్ని చక్కదిద్దటం స్త్రీ బాధ్యతగా వ్యవహరిస్తుందని గుర్తు చేశారు. వికలాంగుల పెన్షన్లు పెంచడంతోపాటు ఉపాధి వారి పిల్లల చదువులకు కావలసిన ప్రత్యేక సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని ఖమ్మం ప్రెస్ క్లబ్ లో వికలాంగ మహిళలకు స్వీట్లు పంచి శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం అధ్యక్షురాలు భవాని చౌదరి, తేలూరి సుజాత, మేరుగు నాగమణి, జిల్లా కాంగ్రెస్ నాయకులు వేల్పుల మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నుండి మాదిగల ను దూరం చేయవద్దు

**–కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పిడమర్తి రవి, వక్కలగడ్డ**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**




తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద కులమైన మాదిగలను కాంగ్రెస్ పార్టీలో కొంతమంది కుట్ర చేసి అణిచివేస్తున్నారని రావలసిన అవకాశాలను రానీయకుండా పార్టీలో మేనేజ్ చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు పిడమర్తి రవి ఆరోపించారు. ఆదివారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో పెద్ద కులాన్ని పక్కకు పెట్టడం వల్ల కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులో నష్టం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఆలోచించి మాదిగల కు న్యాయం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగ ఉద్యోగుల సభలో మాదిగల కోసం మాట్లాడిన తీరును మాదిగల పెట్టిన డిమాండ్లు అంగీకరించినందుకు సీఎంకు ధన్యవాదాలు తెలియజేశారు. ఆ సభలో పెట్టిన డిమాండ్లను పరిష్కారం త్వరగా చేయాలని ముఖ్యమంత్రిని కోరుతున్నామన్నారు. రానున్న కాంగ్రెస్ పార్టీ పదవుల్లో, ప్రభుత్వ నియామకాల్లో మాదిగలకు అవకాశాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. వక్కలగడ్డ సోమ చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో రెండు ఎస్సీ నియోజకవర్గాలలోను మాల ఉప కులాలకు చెందిన వారే ఎమ్మెల్యేలుగా ఉన్నారని మాదిగల కి ఎటువంటి అవకాశం దక్కలేదని అన్నారు. అదేవిధంగా ఈ మధ్య జరిగిన ఏదులాపురం మున్సిపాలిటీలో కూడా మాలలకే అవకాశం దక్కిందని మాదిగలకు అన్యాయం జరిగిందని ఆరోపించారు ఏదులాపురంలో 30 ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడిన మాదిగలు ఉండగా వారికి కూడా అవకాశం ఇవ్వకపోవడం శోచనీయమని తమ సొంత ప్రయోజనాల కోసం పార్టీని ఫణంగా పెట్టవద్దని కాంగ్రెస్ పార్టీ కి మాదిగలను దూరం చేయవద్దని కనీసం ఇప్పటికైనా రాబోయే నామినేటెడ్ పదవులను పార్టీ పదవులలోనూ జిల్లాలోనూ రాష్ట్రస్థాయిలోనూ జనాభా దామాషా ప్రకారం మూడింట రెండు వంతులు మాదిగలకు కేటాయించి న్యాయం చేయాలని కోరారు. ఖమ్మం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు మంత్రులు మాదిగ సామాజిక వర్గానికి పదవులు ఇవ్వవలసిందిగా ముఖ్యమంత్రికి టిపిసిసి అధ్యక్షులకు సిఫార్సు చేయవలసిందిగా వినమ్రంగా వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బొబ్బిలి భరత్ చంద్ర జిల్లా ఎస్సీ సెల్ నాయకులు తోళ్ల రాకేష్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కష్టాల క్రాంతి కుమార్, ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ మాదిగ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులను గౌరవిద్దాం వారి సేవలు మరువలేనివి

**–కట్టా స్వరూప రాణి**

**వైరా రూరల్(సూర్య న్యూస్):–**



వైరా మున్సిపాలిటీ ఐదవ వార్డు కౌన్సిలర్ కట్టా స్వరూప రాణి ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వారి ఇంటి వద్ద పారిశుద్ధ కార్మికులతో కలిసి మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు . ఈ సందర్భంగా కేక్ కట్ చేసి తినిపించారు, ఈ సందర్భంగా పారిశుద్ధ కార్మికులకు స్వీట్ బాక్సును పంపిణీ చేసి ఆర్థిక చేయూత అందించారు. అనంతరం కౌన్సిలర్ కట్టా స్వరప రాణి మాట్లాడుతూ సమాజంలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని రాజకీయం వ్యాపారం వైద్యంతో పాటు నాసా లాంటి పరిశోధన కేంద్రంలో కూడా మహిళలు దూసుకుపోతున్నారని ఆమె అన్నారు ,పారిశుద్ధ్య కార్మికులను మనం పూజించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, పారిశుద్ధ్య కార్మికుల వలనే మనమంతా ప్రశాంత వాతావరణంలో ఉంటున్నామని వారిని గౌరవించాలని ఆమె అన్నారు. పారిశుద్ధ్య కార్మికులు లేకపోతే ఎక్కడ శుభ్రత కనిపించదని తెలిపారు .అంతర్జాతీయ మహిళా దినోత్సవం పారిశుద్ధ్య కార్మికుల మధ్య చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని కట్టా స్వరూపురాని అన్నారు. ఈ కార్యక్రమంలో సామ్రాజ్యం, బత్తుల రాణి, కుమారి, లీల ,శైలజ ,వేముల లీల ,వెంకటమ్మ ,ఉపేందర్ ,సుందరి, కవిత ,రామాల రాణి, సామ్రాజ్యం ,అరుణ ,రమణ, నాగమణి,తదితరులు పాల్గొన్నారు.

# వల్లాపురంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**– గ్రామ మొదటి మహిళా సర్పంచ్ ను సన్మానించిన వ్యవసాయ విద్యార్థులు**

**వైరా రూరల్(సూర్య న్యూస్):–**



మండల పరిధిలోని వల్లపురం గ్రామంలో అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల ఆర్ఏడబ్ల్యుఈపి విద్యార్థులు స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ మన్నేం హనుమంతురావు అధ్యక్షతన మహిళా దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో మొట్టమొదటి మహిళా సర్పంచ్ గా పనిచేసిన వడ్డేపూడి జయమ్మ ను గ్రామపంచాయతీ పాలకమండలి ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ మహిళా శక్తి యొక్క ప్రాముఖ్యతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వేల్పుల నారాయణ, కార్యదర్శి లక్ష్మణరావు, ఆర్ఈఏసి మెంబర్ రాణా ప్రతాప్, వ్యవసాయ కళాశాల విద్యార్థులు మహిత,తనీషా, ప్రణతి,సిరి చందన,కీర్తి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో మహిళా దినోత్సవం

**–చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ ను సన్మానించికమిషనర్.**

**వైరా సూర్య ఆర్సి :--**



అంతర్జాతీ యమహిళాది నోత్సవాన్ని పురస్కరించుకుని ఆది వారం మున్సిపల్ కార్యాలయం లో చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ ను,మహిళా కౌన్సిలర్లను మెప్మా సిబ్బందిని ,కమీషనర్ యు గురులింగంఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా చైర్ పర్సన్ డాక్టర్ చంద్రకళమాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి అత్యంత ప్రాధాన్యత ఉన్నదని, మనకు స్వాతంత్రం రాక ముందునుండే ప్రపంచ వ్యాప్తంగా మహిళల ఆందోళ నలుజరిగాయని, మహిళా అసమానతలకు వ్యతిరేకంగా ఉద్యమించిన క్లారా జెట్లిన్ నాయకత్వ లక్షణాలను పుణికి పుచ్చుకోవాలని, ఇంకా అనేకమందిమహిళలు త్యాగపూరితమైన పోరాటాలు చేసి నేడు మనం అనుభవిస్తున్న హక్కులను సాధించి పెట్టారని, అటువంటి మహిళా యోధులకు మహిళా దినోత్సవం వందనాలర్పిస్తుందని డాక్టర్ కాపా చంద్రకళ అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉంద్రు వరలక్ష్మి, ముళ్ళపాటివిజయలక్ష్మి,మాదినేని సునీత, తిరుపతి శివకుమారి, నల్లమోతు శైలజ, చింతనిప్పు సులోచన, గోరంట్ల శ్రీదేవి,మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి:- ఎంపీఓ లక్ష్మీ రాజేశ్వరి.

**వైరా రూరల్(సూర్య న్యూస్):–**




మండల పరిధిలోని ప్రతి గ్రామ పంచాయతీల్లో ప్రజల సౌకర్యాలైన పారిశుద్ధ్యం నీటి సరఫరా విద్యుత్ దీపాల పనితీరు మెరుగు పరిచేందుకు వార్డుల వారిగా సమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంతో 99 రోజుల ప్రత్యేక కార్యచరణ రూపొందించింది. అందులో భాగంగా ఆదివారం మండల పరిధిలోని పాలడుగు గ్రామ సర్పంచ్ గద్దల నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను ఆమె ప్రత్యేకంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ చేపట్టి అమలు చేస్తున్నాం. ప్రతి పంచాయతీలో జరుగుతున్న పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, వార్డుల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని, అధికారులు సిబ్బందికి సహకరించి పనులు సక్రమంగా జరిగేలా చేయూతనందించాలని, సంబంధిత అధికారులు సిబ్బంది పనులు పగడ్బందీగా చేపట్టి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వేము కిరణ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ రఫీ, వార్డు మెంబర్లు బలుగూరి సైదులు బాబు తదితరులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలే మహారాణులు

**-మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు**

**-స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి**

**మధిర, సూర్య మేజర్ న్యూస్**

మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. మధిర రూరల్ ఎస్ ఐ లక్ష్మి భార్గవి పట్టణ ఎస్ ఐ నవిత, అసోసియేషన్ లోని మహిళలందరిని పుష్పగుచ్ఛా లు శాలువా లతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు రూరల్ ఎస్ ఐ లక్ష్మీభార్గవి మాట్లాడుతూ మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలన్నీ చాలా ఇన్స్పిరేషన్ గా ఉంటాయి అని మహిళా దినోత్సవం సందర్భంగా మమ్మల్ని ఇలా సత్కరించడం చాలా సంతోషం అని అన్నారు మరొక సన్మాన గ్రహీత టౌన్ ఎస్ ఐ నవిత మాట్లాడుతూ మహిళలను ఇలా గౌరవిస్తున్న అసోసియేషన్ కు కృతజ్ఞతలు తెలియ జేస్తూ ప్రతి ఒక్కరు కూడా మీ ఇంట్లో ఉండే మహిళలను గౌరవించాలని చిన్న చిన్న ప్రశంసలతో ఆనందంగా ఉండేలా వారి కష్టాన్ని గుర్తించాలని అదే ప్రతి మహిళ



కోరుకునేది అంటూ మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారుతదనంతరం డాక్టర్ మనోరమ మరియు మాజీ వార్డు కౌన్సిలర్ మాధవి మాట్లాడుతూ మహిళలకి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న మధిర స్విమ్మింగ్ అసోసియేషన్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.ఇదే కార్యక్రమంలో జంగా అరుణ, నిస్సీ హరిని ,బనిగండ్లపాటి కనకదుర్గ,ఊటుకూరి కవిత,చలువాది మాలతి,అంజలి లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పల్లపోతు ప్రసాదరావు, చుక్కా రాంబాబు, చల్లా సత్యనారాయణ,గందూరి రాంబాబు, లింగంపల్లి అప్పారావు,ఆదూరి అబ్రహం,మహంకాళి శ్రీనివాసరావు,అబ్దుల్ హనీఫ్, మేకల ఉపేంద్ర, వట్టి సైదులు,వందనపు శ్రీనివాసరావు,మేడ గోపినాథ్, దాచేపల్లి రాము,కొత్తూరు నరసింహారావు,ఫైర్ పిచ్చిరెడ్డి,నంబూరి మురళి తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు మొక్కజొన్న కొనుగోళ్ల జాడేది

**-మార్క్ ఫెడ్ రాక కోసం రైతుల ఎదురుచూపులు**



**సూర్య ప్రతినిధి ఖమ్మం**

ఈయేడు యాసంగిలో రికార్డు స్థాయిలో మొక్కజొన్న సాగయింది. ప్రస్తుతం మొక్కజొన్నల ధర బహిరంగ మార్కెట్లో క్వింటాలకు 1800ల వరకు పలుకుతుంది. పంట పూర్తిస్థాయిలో కల్లాల్లోకి వచ్చేసరికి 1500,1600 లకు పడిపోతుందనే భయాందోళన రైతుల్లో ఏర్పడింది. ప్రభుత్వ మద్దతు ధర 2400 ఉన్నా మార్కెటింగ్ ఫెడరేషన్ (మార్క్ ఫెడ్) తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఒక ప్రభుత్వ సంస్థ, ఇది రైతులకు మద్దతు ధర కల్పించేందుకు వివిధ రకాల పంటలను కొనుగోలు చేస్తుంది. ఈ సంస్థ, రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు కొనుగోళ్ల కార్యాచరణ ప్రకటించకపోవడంతో అన్నదాతల్లో ఆందోళన నెలకొన్నది.మొక్కజొన్నలు కళ్ళాల్లోకి వచ్చినప్పుడు ఏర్పాట్లు మొదలుపెడితే కొనుగోళ్లకు నెలకు పైగా పడుతుంది మొక్కజొన్నలను రోజుల తరబడి కల్లాల్లో నిలువ ఉంచాలంటే అకాల వర్షాల భయం, ఈమధ్య గాలి వానకి నేలరాలిన మొక్కజొన్న అన్నదాతలను కంటిమీద కునుకు లేకు ండా చేస్తుంది. యాసంగిలో రికార్డు స్థాయిలో మొక్కజొన్న సాగైన నేపథ్యంలో గత సీజన్ లో 3.75లక్షల టన్నులు కొన్న ప్రభుత్వానికి ఈసారి కొనుగోళ్లు రెట్టింపయ్యే అవకాశం ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ చూసినా ఏపుగా పెరిగిన మొక్కజొన్న చేలే కనిపిస్తున్నయి. యాసంగిలో మొక్కజొన్న సాధారణ సాగును మించి177 శాతంగా నమోదైంది. యాసంగిలో ఇప్పటివరకు అన్ని రకాల పంటలు 76.25లక్షల ఎకరాల్లో సాగవగా అందులో మక్కలే 11.40 లక్షల ఎకరాలు. మొత్తంగా 15 శాతం. ఈ పరిస్థితి చూస్తే యాసంగిలో మక్కలు కొనుగోలు సర్కారుకు కత్తి మీద సాము లా మారనుంది."నిరుటి కంటే 4 లక్షల ఎకరాలు అధికం"ఈ సీజన్లో మొక్కజొన్న సాధారణ సాగు విస్తీర్ణం 6.45 లక్షల ఎకరాలు, కానీ ఇప్పటికే 11.40 లక్షల ఎకరాల్లో రైతులు సాగు చేశారు. ఖమ్మం జిల్లాలోనే అత్యధికంగా 1.69 లక్షల ఎకరాల్లో మక్కలు సాగు చేశారు. నాగర్ కర్నూల్ లో గతంలో ఎన్నడూ లేనివిధంగా 1.35 లక్షల ఎకరాల్లో, మహబూబాబాద్ లో 1.02 లక్షల ఎకరాల్లో పంట సాగైంది. నిర్మల్, వరంగల్ లో లక్ష ఎకరాల చొప్పున, భద్రాద్రి కొత్తగూడెంలో 72 వేలు, హన్మకొండలో 65 వేలు, గద్వాలలో 47 వేలు, కామారెడ్డిలో 34 వేలు, నిజామాబాద్లో 32 వేలు, జగిత్యాల లో 31వేల ఎకరాల్లో మక్కల సాగు నమోదైంది. గతేడాది ఇదే సమయానికి 7.44లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగయింది. 28.50 లక్షల టన్నుల దిగుబడి



వస్తుందని అంచనా గత కొన్నేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం మక్కలకు మద్దతు ధర కల్పించి రైతుల నుంచి కొనుగోళ్లు చేస్తోంది. మార్కెట్లో మద్దతు ధర కంటే తక్కువకే విక్రయాలు జరుగు తుంటే అప్రమత్తమైన సర్కారు వెంటనే మార్క్ ఫెడ్ ను నోడల్ ఏజెన్సీగా రంగంలోకి దించి కొనుగోలు చేస్తోంది. గత వానాకాలంలోనూ రూ.800 కోట్లకు పైగా వెచ్చించి దాదాపు 3.75 లక్షల టన్నులకు పైగా మక్కలను సేకరించింది. ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తూ మక్కలు కొంటుండడంతో భరోసాతో రైతులు యాసంగిలో భారీ స్థాయిలో సాగును పెంచారు.మార్కెటింగ్ ఇబ్బందులూ తప్పడంతో గతంలో కంటే యాసంగిలో మక్కల సాగు గణనీయంగా పెరిగింది. ఫలితంగా యాసంగిలో మక్కలు కొనుగోళ్లు గత వానాకాలం కంటే రెట్టింపయ్యే అవకాశం కనిపిస్తోంది. మరో 15 తరువాత పంట మార్కెట్లోకి రానుండడంతో గత సీజన్లో కంటే అధికంగా సేకరించేందుకు సర్కారు అతి త్వరలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని రైతుల కోరుకుంటున్నారు "ఏనిగండ్ల శ్రీనివాస్ రావు" సీనియర్ జర్నలిస్ట్...



# అన్నప్రాసన కార్యక్రమానికి హాజరైన పొంగులేటి మాధురి

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**





మండల పరిధిలోని వెంకటాపురం గ్రామ సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, లక్ష్మి దంపతుల కుమారుడు బొగ్గుల నరేందర్ రెడ్డి స్వాతి దంపతుల కుమారుడు క్రిషివ్ రామ్ రెడ్డి అన్నప్రాసన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి పొంగిలేటి మాదురి, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల్ నాగేశ్వరరావు, మాజీ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు దుర్గాప్రసాద్, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బందారు నరసింహారావు, హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ ఐలూరు వెంకటేశ్వర రెడ్డి, మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి. సుధాకర్ రెడ్డి,జిల్లా నాయకులు కెవిఆర్ హాస్పిటల్ అధినేత డాక్టర్. కోట రాంబాబు, అనుమోలు వెంకటకృష్ణారావు,శీలం. శ్రీనివాస్ రెడ్డి,యరమల పూర్ణచంద్రారెడ్డి సర్పంచులు ముక్కర రామకృష్ణారెడ్డి, బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి,తలపురెడ్డి నాగిరెడ్డి, షేక్ పెద్ద బాబు సాహెబ్, మాజీ ప్రజా ప్రతినిధులు, మూల్పూరి శ్రీనివాసరావు,వెన్నపూస కృష్ణారెడ్డి, పంబి. సాంబశివరావు, బూసిపల్లి వెంకటరెడ్డి, అంకసాల. శ్రీనివాసరావు,శీలం వెంకటరామిరెడ్డి, వేమిరెడ్డి త్రివేణి,వెన్నపూస కృష్ణారెడ్డి, కర్నాటి సుధాకర్ రెడ్డి, రాజీవ్ గాంధీ, షేక్ జాన్ బాషా, దేవరకొండ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# పది విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

**-నారాయణ బెస్ట్ ఫౌండేషన్ స్కూల్ కరస్పాండెంట్ భోనగిరి నారాయణరావు**



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

నారాయణ బెస్ట్ ఫౌండేషన్ స్కూల్ 10వ తరగతి విద్యార్థుల ఫేర్వెల్ డే ను ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ భోనగిరి నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో పాఠశాల విద్య అత్యంత కీలకమైనదని అన్నారు. ప్రతి విద్యార్థికీ జీవితంలో అత్యంత కీలకమైన మలుపు 10వ తరగతితోనే ప్రారంభం అవుతుందని అన్నారు. ఏ వ్యక్తి అయినా జీవితంలో ఉన్నత స్థాయి చేరుకోవాలంటే 10వ తరగతి కీలకమని అన్నారు. 10వ తరగతి తర్వాత ఆ విద్యార్థికి ఉన్నటువంటి ఆకాంక్షను బట్టి ఉన్నత విద్యకు మార్గం ఏర్పడుతుందని ఆయన తెలిపారు. ఆ మార్గాన్ని తానే ఎంచుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఆనవాయితీగా పాఠశాల స్థాయిలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు 10వ తరగతి చదువుతూ పాఠశాలను విడిచి వెళ్లే విద్యార్థులను అభినందిస్తూ వీడ్కోలు సభ ఏర్పాటు చేయటం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలనిఉపాధ్యాయులు ఆశీర్వదించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులు మరియు ప్రిన్సిపాల్ వనజ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలకు కాంగ్రెస్ పెద్దపీట

**-మంత్రి వర్గంలోనూ ఇద్దరు మహిళా మంత్రులు**
**-జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**
**-జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దెబ్బల సౌజన్య ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు**

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే మహిళా పక్షపాతి ప్రభుత్వం అని ప్రభుత్వ అన్ని పథకాలకు మహిళా పేరు మీదనే అమలు జరుగుతుంటాయని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఆదివారం ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ.... మహిళా దినోత్సం అని చాలా సామాన్యంగా అనే ఈ రోజుకు ఎంతో ప్రత్యేకత ఉంది అని అన్నారు.వాస్తవానికి ఇది 'అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం'. కాలక్రమంలో ఇది మహిళా దినోత్సవంగా పిలువబడు తుంది అని అన్నారు.అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం యాదృచ్ఛికంగా జరగడం లేదు. దీని వెనుక ఎన్నో ఏళ్ల నాటి చరిత్ర ఉంది. ఎన్నో కార్మిక పోరాటాలు, ఆందోళనలు, నిరసనలు, నినాదాలు, ఎంతోమంది మహిళల త్యాగాలు ఇందులో ఉన్నాయనీ గుర్తు చేశారు. మహిళల కోసం మహిళలే గొంతు ఎత్తి, రోడ్డు మీదకు వచ్చి ఒక్కటిగా పోరాడిన సమిష్టి పోరాటతత్త్వం ఇందులో ఉంది అని అన్నారు. మహిళా కార్మికోద్యమానికి 1908లో బీజాలు పడ్డాయని, తక్కువ పని గంటలు, సరైన వేతనం, ఓటు వేసే హక్కు కోసం న్యూయార్క్ సిటీలో 15 వేల మంది మహిళలు మొదటిసారిగా ప్రదర్శన చేశారని అన్నారు.ఈ మహిళల డిమాండ్లను దృష్టిలో పెట్టుకుని అమెరికాలోని సోషలిస్టు పార్టీ 1909వ సంవత్సరంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించడం జరిగింది అని తెలిపారు. ఈ మహిళా దినోత్సవాన్ని జర్మన్ మార్కిస్ట్ సిద్ధాంతకర్త, కమ్యూనిస్ట్ కార్యకర్త క్లారా జెట్కిన్ అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించాలని ఆలోచన చేశారు. కోపెన్‌హెగెన్ నగరంలో 1910లో జరిగిన 'ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ వర్కింగ్ ఉమెన్' సమావేశంలో ఆమె ఈ ప్రతిపాదన చేశారు. 17 దేశాల నుంచి ఈ సదస్సుకు హాజరైన 100 మంది మహిళలు క్లారా జెట్కిన్ ప్రతిపాదనను ఏకగ్రీవంగా అంగీకరించారనీ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని తొలిసారిగా 1911లో ఆస్ట్రియా, డెన్మార్క్, జర్మనీ, స్విట్జర్లాండ్ దేశాల్లో నిర్వహించారు.1975వ సంవత్సరంలోనే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐక్యరాజ్య సమితి అధికారికంగా నిర్వహించింది. అలాగే ప్రతి ఏటా ఏదో ఒక ఇతివృత్తం (థీమ్)తో ఈ దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ ఏడాది మహిళా దినోత్సవ ప్రధాన థీమ్ "ఇవ్వడం ద్వారా పొందాలి' దీని అర్థం మహిళల విద్య, శిక్షణ, ఉపాధి, ఆర్థిక స్వావలంబనకు మద్దతు ఇస్తే మొత్తం సమాజానికి ఫలితం చేకూరుతుందని చెప్పడం అని అన్నారు. ఈ థీమ్ ద్వారా ప్రధానంగా ఈ లక్ష్యాలు మహిళలకు విద్య, వృత్తి, నాయకత్వంలో సమాన అవకాశాలు కల్పించడం, జ్ఞానం, వనరులు మరియు అనుభవాలను పంచుకుని ఒకరికొకరు సహాయం చేసుకోవడం అని



స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహచర మంత్రి వర్గ సభ్యుల సహకారంతో ప్రభుత్వ పథకాలను ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరుతో మంజూరి,మహిళలను మహారాణులను చేయాలని ప్రజాపాలన గావిస్తున్న ప్రభుత్వం మహిళలను లక్షాధికారులను చేసే ఉద్దేశంతో డ్వాక్రా గ్రూప్ లకు వడ్డీ లేని రుణాలు, బస్సుల కొనుగోలు చేయించి వాటిని ఆర్ టి సి అద్దెకితీసుకోవటం తద్వారా మహిళా ఆర్థిక స్వావలంబనకు కృషి చేస్తున్నామని అదే విధంగా మహిళలకు ఆర్ టి సి బస్ లలో ఉచిత ప్రయాణం, గాస్ సబ్సిడీ అనేక మహిళాభివృద్ధి పథకాలను చేపడుతున్నామని అన్నారు.

అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి,మహిళామణులకు సన్మానం చేసినారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, సయ్యద్ గౌస్,పుచ్చకాయల వీరభద్రం, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,కార్పొరేటర్లు రఫీదా బేగం, మిక్కిలినేని మంజుల నరేంద్ర, తోట ఉమారాణి,రుద్రగాని శ్రీదేవి,బిక్కసాని స్వరూప,భార్గవి, దివ్య,చంద్రిక, సుగుణ,గోవిందమ్మ, రమాదేవి, జ్యోతి, మంగ, పుష్ప తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఖాళీ గ్యాస్ సిలిండర్‌తో సీపీఐ(ఎం) ఆందోళన..

**-గ్యాస్ ధర పెంపును ఉపసహరించాలి..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణిటకారేపల్లి మార్చి 8 ఊకేంద్ర ప్రభుత్వం వంటా గ్యాస్ ధరలను పెంచటం నిరసిస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆదివారం మాణిక్యారంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఖాళీ గ్యాస్ బండను రోడ్డుపై ఉంచి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేదల గురించి పట్టించుకోవడంలేదని తన కార్పొరేట్ మిత్రుల లాభం కోసం పనిచేస్తుందని విమర్శించారు. అమెరికా అధ్యక్షులు ట్రంప్ చేతిలో కీలుబొమ్మగా మారిన మోడీ తక్కువ ధరకు క్రూడ్ ఆయిల్ గ్యాస్ అందిస్తున్న మిత్ర దేశమైన రష్యా ను కాదని అమెరికాకు మోకరిల్లుతున్నారని ఆక్షేపించారు. ఇరాన్ – ఇజ్రాయిల్ యుద్ధాన్ని సాకుగా చూపి గ్యాస్ ధరల పెంపు అనైతికమన్నారు. గ్యాస్ , ఆయిల్ దిగుమతులకు ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్న వాటిని తన కార్పొరేట్ మిత్రుల స్వలాభం కోసం విస్మరిస్తున్నారని అన్నారు పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు ఈ



కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొండబోయిన ఉమావతి,పోతర్ల నాగేశ్వరరావు, పంచాయతీ 3 వార్డు సభ్యురాలు అజ్మీర జ్యోతి, బసరాజు రమేష్, వల్లపు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# జమలాపురంలో ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
మండల పరిధిలోని జమలాపురం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా గ్రామ సర్పంచ్ తుళ్లూరు నిర్మల కుమారిని గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నిర్మల కుమారి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో తమ సత్తా చాటే విధంగా ఆత్మవిశ్వాసంతో పనిచేయాలని అన్నారు ప్రభుత్వాలు అన్ని విధాలుగా మహిళలకు కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని విజయాలను సాధించాలన్నారు రాజకీయ రంగంలో ఉద్యోగ అవకాశాలలో మహిళలకు ప్రభుత్వ రిజర్వేషన్లు కల్పించిందని వాటిని సద్వినియోగం చేసుకొని విజయాలు సాధించాలన్నారు. ముఖ్యంగా మహిళలకు సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై పోరాడాలన్నారు. మహిళలు ఆర్థిక సామాజిక రాజకీయ విద్య వైజ్ఞానిక రంగాలలో తమ ప్రతిభను చాటాలన్నారు. ఆడపిల్లలను మగ పిల్లలతో పాటుగా చదివించాలన్నారు. ఈరోజు మనం అందరం మహిళా దినోత్సవం ఆనందంగా జరుపు కోవడం సంతోషంగా ఉందని తనను సన్మానించిన గ్రామస్తులకు తోటి మహిళలకు, జర్నలిస్టు సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి, వైద్య,ఆశ,పారిశుద్ధ్య, పంచాయతీ మహిళా సభ్యులను సర్పంచ్ నిర్మల కుమారి ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛాలు అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులను ఆదుకోవాలి

## -మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు షేక్ లాల్ మహమ్మద్

**వైరా రూరల్(సూర్య న్యూస్):-**
గతం లో అకాల వర్షాలకు మొక్కజొన్న పంట నష్టం జరిగితే తెలంగాణ మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు రైతుల యొక్క కష్టాలను చూసి మొక్కజొన్న పంటలను పరిశీలించి ఎకరానికి పదివేల రూపాయలు వెంటనే ప్రకటించి అట్టి నష్టపరిహారం సంబంధిత అధికారులతో రైతులకు నష్టపరిహారం చెల్లించడం జరిగింది.కనీసం ఈనాడు మొక్కజొన్న పంటలకు అపార నష్టం జరిగిన నష్టపరిహారం ఇవ్వకపోయినాకనీసం పంటల పరిశీలన చేయడానికి కూడా ప్రజాప్రతినిధులు వెళ్లి రైతులను ఓదార్చే పరిస్థితి



కనపడటం లేదు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎకరానికి 10000 మాత్రమేనా ఇచ్చేది అని పెద్ద పెద్ద మాటలు మాట్లాడినారు అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం పంటలు పరిశీలన చేయటానికి కూడా వెళ్లే పరిస్థితి లేదు అంటే ఈ ప్రభుత్వానికి రైతుల పైన ఎంత ప్రేమ ఉందో రైతులు అర్థం చేసుకోవాలని అన్నారు. మొక్కజొన్న రైతులకు నష్టం ఇచ్చే పరిస్థితి ఎలాగూ లేదు కాబట్టి రైతుల పండించిన మొక్కజొన్న పంటలను ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర అందించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని రైతుల తరఫున కోరారు.

# శ్రీరామనవమి ఏర్పాట్ల పనులను పరిశీలించిన కలెక్టర్ అంకిత్





భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్ )- ఈ నెల 27,28 తేదీలలో భద్రాచలం పుణ్యక్షేత్రంలో ఈనెల 27న, రాముని కళ్యాణం 28న పట్టాభిషేకం భద్రాచలం దేవస్థానం ఆధ్వర్యంలో జరగనున్న వేడుకను తిలకించడానికి ఇతర రాష్ట్రాల నుండి సుధీర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని భద్రాచలం వచ్చే భక్తుల కోసం చలువ పందిళ్ళు, త్రాగునీరుతో పాటు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాట్లు ఉండాలని భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులకు ఆదేశించారు. ఆదివారం భద్రాచలం విచ్చేసిన కలెక్టర్ భద్రాచల సబ్ కలెక్టర్ మృణాల శ్రేష్టతో కలిసి శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం, రాముని పెండ్లి ఏర్పాట్ల కొరకు మిథిలా స్టేడియంలో జరుగుతున్న పనులను ఆయన స్వయానా పరిశీలించి దేవస్థానం ఈఓ కే,దామోదర్ రావును జరగబోయే రాముడి పెండ్లి ఏర్పాట్ల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ మాట్లాడారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం, పట్టాభిషేకంకు రానున్న భక్తులకు వేసవిని దృష్టిలో పెట్టుకొని ఇరిగేషన్ శాఖ ద్వారా కల్యాణ మండపంలోని భక్తులకు కళ్యాణం మండపం బయట ఉండే భక్తులకు ఇరిగేషన్ శాఖ ద్వారా ప్రత్యేకంగా పాలి హౌజ్ లు ఏర్పాట్లు చేయాలని, దేవస్థానానికి సంబంధించిన అన్ని పనులు అయిపోవాలని, అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించి అప్పగించిన పనుల ఏర్పాట్లలో అంకితభావంతో పనిచేయాలని సూచించారు. వివిధ రాష్ట్రాల నుండి భక్తులు భద్రాచలం రాగానే వారికి కళ్యాణ మండపానికి నేరుగా వెళ్లడానికి ముఖ్యమైన ప్రదేశాలలో భక్తులకు తెలిసే విధంగా ఫ్లెక్సీలు, రూట్ మ్యాప్‌లు ఏర్పాట్లు చేయాలని, భక్తులందరికీ స్వామివారి తలంబ్రాలు, ప్రసాదాలు అందరికీ అందే విధంగా ప్రత్యేక చర్యలు చర్యలు చేపట్టాలని అన్నారు. ఎండాకాలం నడుస్తున్నందున భక్తులు వారు బసచేసే ప్రాంతం నుండి కళ్యాణ మండపానికి రావడానికి రవాణా సౌకర్యం కల్పిస్తున్నామని, కళ్యాణం తిలకించడానికి వచ్చే భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని, అందుకు భక్తులు కూడా అధికారులకు సహకరించి స్వామివారి కల్యాణాన్ని కనులారా తిలకించి తిరిగి మీ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆయన కోరారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, శ్రీ స్వామివారి కళ్యాణం తిలకించడానికి వచ్చే భక్తులు కనులారా కళ్యాణము పట్టాభిషేకం తిలకించాడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తూ అలాగే ప్రసాదం కౌంటర్లు తలంబ్రాల కౌంటర్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నామని ఎక్కడపడితే అక్కడ తినుబండారాలు తిని ఆరోగ్యం పాడు చేసుకోకుండా ప్రత్యేకంగా ఫుడ్ సేఫ్టీ అధికారులను తనిఖీ చేసే విధంగా చర్యలు చేపట్టామని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మ్రిణాలి శ్రేష్ట, దేవస్థానం ఈవో దామోదర్ రావు,దేవస్థానం డిఈ రవీందర్,తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ బోధనలు మానవాళికి ఆదర్శం

**-మత సామరస్యం, అహింసను చాటిన గొప్ప సంస్కర్త**
**-అహింసా మార్గంలో నడవడమే సేవాలాల్‌కు ఇచ్చే నిజమైన నివాళి**
**-అడవి బిడ్డల హక్కుల కోసం నిరంతరం పోరాడుతాం**
**-తండాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి చేయాలి**
**-ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**
**-ఉల్లాసంగా..ఉత్సాహంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు**



లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- సంత్ సేవాలాల్ బోధనలు సర్వమానవాళికి ఆదర్శమని, ఆయనను ఆదర్శనంగా తీసుకొని ప్రతిఒక్కరు సమాజసేవకు అంకితం కావాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీపంలోని మైదానంలో నిర్వహించిన లంబాడా గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. తొలుత సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో పేరుకుపోయిన మూఢనమ్మకాలను పారద్రోలి, అహింసా మార్గంలో నడవాలని సేవాలాల్ మహారాజ్ ఇచ్చిన పిలుపు ఎంతో గొప్పదని కొనియాడారు. ప్రకృతిని ప్రేమిస్తూ, అడవిని సంరక్షించుకుంటూ జీవించే గిరిజన సంస్కృతికి ఆయన దిక్సూచిగా నిలిచారని పేర్కొన్నారు. తండాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, గిరిజనుల భూమి, సాగు హక్కుల కోసం తాము నిరంతరం అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సేవాలాల్ చూపిన బాటలో నడుస్తూ సామాజిక ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం మెరుగుపడాలని, వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అడవి బిడ్డల జీవన ప్రమాణాలు పెరిగినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, తహసిల్దార్లు పుల్లయ్య, కృష్ణప్రసాద్, పి కృష్ణ, దారా ప్రసాద్, డీటీ అంజద్, నాయకులు భూక్యా దస్రు, లక్ష్మణ్ నాయక్, శాపావత్ రవి, జర్పుల ఉపేందర్, వీరూ నాయక్, హత్తిరామ్, రమేష్ రాథోడ్, జుంకి లాల్, రమేష్ నాయక్, లావుద్య ప్రసాద్, పూర్ణ, హరిలాల్ పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి

**-సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన.**




గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని తెలంగాణ వ్యవసాయ గ్రామీణ కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం గుండాల మండల కేంద్రంలో సీఐటీయూ, తెలంగాణ వ్యవసాయ గ్రామీణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్ తో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం పేదలపై భారాలు మోపుతుందన్నారు. కార్పోరేట్లకు కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ పేదలపై భారాలు మోపడం సిగ్గుచేటన్నారు. పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని నినదించారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కె నబి, తెలంగాణ వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం మండల నాయకులు తోలెం గోపి,ఊకె వెంకటేశ్వర్లు,జిల్లా సహాయ కార్యదర్శి వజ్జ సుశీల, జిల్లా కమిటీ సభ్యులు పాయం సారమ్మ, నజ్మా, ఈశ్వరి, విజయలక్ష్మి, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇండ్లు మంజూరు - ఎమ్మెల్యే కోరం



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు విడతలవారీగా మంజూరు చేస్తుందని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య తెలిపారు. ఆదివారం ముత్యాలంపాడు గ్రామంలో నిర్మాణం పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇంటి ని ప్రారంభించారు. అనంతరము తూర్పుగూడెం గ్రామంలో భద్రాచలం ఐటిఐ ద్వారా మంజూరైన పలు లబ్దిదారుల ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసి, నిర్మాణ పనులను వేగవంతం చేయాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రాంబాబు ,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ ,స్థానిక సర్పంచ్ కోరం .హనుమంతు , కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కినేని శ్యామ్,ఈది గణేష్,తదితర నాయకులు పాల్గొన్నారు.

# నేడు భద్రాచలం తాహ సిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి

**- తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు....**

భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్):-నేడు భద్రాచలం మండల తహసీల్దార్ కార్యాలయంలో ఉదయం గం. 10:30 గంల నుండి మధ్యాహ్నం 1.00 గం.ల వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతుందని భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమమునకు అన్ని శాఖల మండలా ధికారులు హాజరు అవుతున్నందున ప్రజలు, ఇట్టి కార్యక్రమమునందు మీ యొక్క సమస్యలను సంబంధిత శాఖల అధికారులచే దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని అందుకు ప్రజలందరూ తప్పనిసరిగా ఈ ప్రజావాణికి వచ్చి దరఖాస్తులను సమర్పించాలని ఆయన తెలుపుతూమండల ప్రజలు ఈ అవకాశమును సద్వినియోగ పరచుకొనవలసినదిగా ఆయన కోరారు.



సూర్య

సోమవారం 09, మార్చి 2026

# పిఆర్‌టియు తెలంగాణ పాల్వంచ మండల శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పాల్వంచలోని ఓల్డ్ ఆర్డిఓ ఆఫీస్‌లో ఘనంగా నిర్వహించారు. దీనికి పాల్వంచ పిఆర్‌టియు తెలంగాణ మండల అధ్యక్షురాలు ప్రభావతి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా కొత్తగూడెం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలితాకుమారి, కార్పొరేషన్ కార్పొరేటర్లు మల్లెల స్వప్న కుమారి, సింధు తపస్వి, సుగుణ,హాజరైయ్యారు. విశిష్ట అతిథిగా డి ఎం హెచ్ వో తుకరాం హాజరైయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ లలితా కుమారి మాట్లాడుతూ మహిళా ఉద్యోగుల సంక్షేమం కోసం పాటుపడతానని, అదేవిధంగా టీచర్స్ సమాజాన్ని నడిపించే రథసారథులు అని అన్నారు. కరోనాకి ముందు తర్వాత విద్యార్థులలో చాలా మార్పు వచ్చింది, వాటిని అధిగమించడానికి మహిళా ఉపాధ్యాయులుగా ఎంతో కృషి చేయాలన్నారు. డిడిఎంహెచ్ఓ తుకారామ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి సమాజ అభివృద్ధికి పాటుపడేవారని, క్యాన్సర్ నివారణ కోసం ఇచ్చే హెచ్ పియూ టీకాలను గురించి ఎలాంటి ప్రమాదము లేదని,14 సంవత్సరములు ఉన్న బాలికలు అందరూ ఈ టీకాలను వేయించుకోవాలని సూచించారు.అనంతరం పిఆర్‌టియు తెలంగాణ నాయకుడు సంగమేశ్వర రావు మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొనే ఇబ్బందులను అధిగమించి మహిళా సాధికారతను సాధించాలన్నారు. ఈ సమయంలో మా కార్పొరేషన్ పరిధిలో పనిచేసే ఉద్యోగుల అందరికీ హెచ్ఆర్ఏ 17.5 వచ్చే విధముగా ఇక్కడికి వచ్చిన కార్పొరేటర్లు డిప్యూటీ మేయర్ కృషి చేయాలని కోరారు. అదేవిధంగా పాఠశాలలకు కళాశాలలో సౌకర్యాలు పెంచి మెరుగైనవిద్య అవకాశాలు విద్యార్థులకు అందేటట్లు చూడాలన్నారు. ఈ సమావేశంలో భద్రాద్రి పిఆర్టియు తెలంగాణ జిల్లా అధ్యక్షులు డి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రవి, పాల్వంచ మండల అధ్యక్షులు వాసమల్ల శ్రీనివాసరావు ,ప్రధాన కార్యదర్శిభూక్య శ్రీనివాస్, మహిళా కార్యదర్శి కరుణకుమారి, మహిళా మణులు మహాలక్ష్మి, మాధవి, గీత ,కామేశ్వరి ప్రతిమ, కవిత సుందరమ్మ ,పుష్పావతి సుధారాణి ,సుజాత ఆదిలక్ష్మి ,ఆరోగ్యం మేరి మధుర, లాల్ బి, స్వరూప రాణి, విజయశాంతి వెంకటరెడ్డి ,బాల్య పూర్ణచంద్రరావు వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా పాత్రికేయురాలు రాజేశ్వరికి ఘన సన్మానం..



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా స్థానిక కోర్టు ఆవరణంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు అంకత ఉమామహేశ్వరరావు పర్యవేక్షణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల మహిళా పాత్రికేయురాలు నీలం రాజేశ్వరిని పూలమాలతో ఘనంగా సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రోగ్రాం కన్వీనర్ ధారా యుగంధర్ మాట్లాడుతూ మహిళలు లేనిదే మానవతకు సార్ధకత లేదని నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారన్నారు. ఈ క్రమంలోనే ప్రతి కార్యక్రమంలో మహిళలు ముందడుగు వేసి విజయాలకు ఆహ్వానం పలకాలని ఆయన అన్నారు. ఈ దిశలోనే పలువురు మహిళలకు సన్మానాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సివిల్ కోర్టు జడ్జి భవాని, మహిళా న్యాయవాది గొంది సంధ్య, న్యాయవాదులు గొంది మురళీమోహన్, వాసవి క్లబ్, వార్డు సభ్యులు పసుమర్తి కుసుమ రామభద్రం, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవం అంటే సన్మానాలు, సంబరాలు చేసుకోవడం కాదు



**– పిఓడబ్ల్యు పూర్వ రాష్ట్ర కార్యదర్శి చంద్ర అరుణ**

ఇల్లందు ఆర్ సి, సూర్య మేజర్ న్యూస్)– అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంటే సంబరాలు, సన్మానాలు చేసుకోవడం కాదని, మహిళా హక్కులను ఎత్తిచూపే ఒక పోరాట దినమని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఉదయం మాస్ లైన్ పట్టణ కార్యదర్శి పాయం వెంకన్న అధ్యక్షతన స్థానిక మహిళా కార్మికుల అడ్డాలో జరిగిన సభలో ఆమె మాట్లాడారు. మార్చి 8 అంటే దీనికి కొంత ప్రాధాన్యత, ఒక చారిత్రిక పోరాటాల నేపథ్యం వుందనీ, కానీ ఇదోక పండుగ కాదని సన్మానాలు సంబరాలు చేసుకునే దినం అసలే కాదని ఆమె పేర్కొన్నారు.న్యూయార్క్ నగరంలో పరిశ్రమల్లో పనిచేసే మహిళా కార్మికులు పని గంటల తగ్గింపుకూ, శ్రమదోపిడీకి వ్యతిరేకంగా, వేతనాలు పెరుగుదల కోసం పోరాడి హక్కులు సాధించుకున్న రోజనీ, హక్కుల సాధన కోసం మహిళలు రక్తతర్పణలు చేసిన ది నమని, 1908 మార్చి 8ను ప్రపంచ మహిళల పోరాట దినంగా జరుపుకోవాలని 1910 సం॥ము కోపెన్ హెగెన్లో జరిగిన మహాసభలో జర్మనీ కమ్యూనిస్టు పార్టీ నా యకురాలు క్వారా జర్కిన్ ప్రతిపాదించి ఆమోదింప చేశారన్నారు.సమాన పనికి సమాన వేతన చట్టం వచ్చి దశాబ్దాలు గడిచాయనీ, సుప్రీం కోర్టు ఆదేశాలిచ్చినా పాలకులు ఖాతరు చేయటం లేదని,గత పది ఏండ్లుగా బీజేపీ, మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల నేపథ్యమే మహాత్మాగాంధీ ఉపాధి హామీ చట్టం పేరు మార్చటం, 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా వి.బి.జీ. రామ్ పథకాన్ని పార్లమెంట్లో ఆమోదించిందనీ, ఉపాధి హామీ చట్టాన్ని ఎందుకు రద్దు చేశామంటే లోపాలున్నాయని పాలకులు సమర్థించుకుంటున్నారన్నారు. ఉపాధి కూలీలుగా పనిచేస్తున్న వారిలో 60% మంది మహిళలే వున్నారనీ,ఈ చట్టం ద్వారా పని కల్పించమని డిమాండ్ చేసే హక్కు ప్రజలకు వచ్చిందనీ, మోడీ ప్రభుత్వం 2025 డిసెంబర్లో తెచ్చిన వి.బి.జి. రామ్జీ పథకం ద్వారా 125 రోజులు పని కల్పిస్తున్నామని తెగ చెప్పుకుంటోందనీ, అదే సమయంలో వ్యవసాయ సీజన్లో 60 రోజులు మినహాయించడం వలన ఆ సమయంలో కూలీలకు డిమాండ్ తగ్గి తక్కువ వేతనాలకు పనిచేయాల్సిన స్థితి ఏర్పడుతుందనీ,ఈ పథకం ద్వారా పని కల్పించమని డిమాండ్ చేసే ఇతరహక్కు హరించబడుతోందనీ అన్నారు. కేంద్ర పనులకు తగ్గ బడ్జెట్ అడిగే అవకాశం, అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు లేదు. పనులు కూడా కేంద్రమే నిర్ణయిస్తుంది. ఫలితంగా ఉపాధి పనులు కుదించటానికి దారి తీస్తుంది. మహిళలు ఉపాధి కోల్పోతారనీ అన్నారు.ఈ కార్యక్రమంలోటియుసిఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, రమణ దుర్గ అరుణ, కోటేశ్వరి నాంచారి యశోద ఉమా సంధ్య ఎల్లా బాయి బండారు లక్ష్మి వరలక్ష్మి చంద్రకళ మీనా, గౌతమి, రాజేశ్వరి, కే పద్మ, జోష్ణ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన గ్రామ పెద్దలు, యువజన నాయకులు.



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–పాల్వంచ మండలం రెడ్డిగూడెం గ్రామంలో మొండికుంట గ్రామానికి చెందిన ఆంధ్రజ్యోతి రిపోర్టర్ పిన్ని కేసు సురేందర్ రెడ్డి బావమరిది వేణు రెడ్డి, నాగలక్ష్మి వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వివాహ వేడుకల్లో గ్రామ పెద్దలు, యువజన నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, ఎస్‌కేటీ గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు, తోట వేణు, పర్వత నరేష్, త్రిపురారి నెహ్రూ, పదిరావూరి శ్రీనివాస్ చారి, బోల్కొండ వేణు, పాపట్ల సంతోష్ రెడ్డి, గోగ్రుముచ్చు వెంకటరమణ, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సమాజం అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమైనది

**– రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల**

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– సమాజం అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమైనదనీ, మహిళలు అన్నీ రంగాల్లో ముందుకు సాగి సమాజాభివృద్ధికి తోడ్పడాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహాదేవ్ ఎంటర్ ప్రైజెస్ అధినేతలు పేటేటి నరసింహారావు, పేటేటి నరేష్‌ల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాల్వంచ పట్టణ పరిధిలోని అయ్యప్ప నగర్ లో ఆదివారం మహాదేవ్ ఎంటర్ ప్రైజెస్ (సోలార్ పవర్ సర్వీస్) కార్యాలయంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పాల్వంచ డివిజన్ పరిధిలోని మహిళా కార్పొరేటర్లు డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, కార్పొరేటర్ లు కొత్వాల విమలాదేవి, పైడిపల్లి జయలక్ష్మి, వేగినాటి భవిత, సీరపు సుగుణ, కాలేరు సింధు తపస్వి, మల్లెల స్వప్న కుమారి, దున్నపోతుల మణి, చెరుకు భాగ్యలక్ష్మి లకు పూల మాలలు, బొకేలు, శాలువాలతో సత్కరించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కార్పొరేటర్లు తమ కృషితో పాల్వంచను మరింత అభివృద్ధి పరిచి, ప్రజామోదం పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, 45 వ కార్పొరేటర్ దంతేబోయిన నరేష్, నాయకులు పైడిపల్లి మహేష్, చిన్న పండు, కొక్కుల వెంకటేశ్వర్లు, సిరిపురపు వెంకట్ రావు, దున్నపోతుల రవి, మాలంపాటి కిరణ్, బొందిలి బాలాజీ, బండారు తేజ, తదితరులు పాల్గొన్నారు.



# కాంట్రాక్ట్ రెసిడెంట్ టీచర్లను రెగ్యులరైజ్ చేయాలి

**-టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు**



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు 10వ తేదీన జరగబోయే టిపిటిఎఫ్ నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో కదిలి రావాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు.గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పండిట్, పీఈటీ పోస్టులను స్కూల్ అసిస్టెంట్ లుగా ఉన్నతీకరించి, వెంటనే పదోన్నతులు కల్పించాలి. కాంట్రాక్టు రెసిడెంట్ టీచర్లను రెగ్యులరైజ్ చేసి,టైం స్కెళ్లను వర్తింపజేసి,మొదటి తేదీన వేతనాలుచెల్లించాలని బదిలీలు,పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలి. కన్వర్టడ్ ఆశ్రమ పాఠశాలలను 10వ తరగతి వరకు అప్ గ్రేడ్ చేయాలి.అన్ని సబ్ జెక్టుల టీచర్లను నియమించాలి.ప్యాటర్న్ ప్రకారం ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలను భర్తీ చేయాలి. అన్ని జిల్లాల్లో ఒకే విధమైన పరిపాలన,పర్యవేక్షణ, అకడమిక్ విధానం అమలు చేయాలి.పాఠశాలల్లో సర్వీస్ పర్సన్లను నియమించాలి.వసతి గృహాలకు హాస్టల్ వెల్ఫేర్ అధికారుల పోస్టులు మంజూరు చేయాలి.గిరిజన సంక్షేమ శాఖ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు పీఎస్ ఎచ్ఎం పోస్టులు మంజూరు చేయాలని కోరుతూ ఈ నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్నామని తెలిపారు.

## జామాయిల్ ట్రాక్టర్ పల్టీ తృటిలో తప్పిన పెను ప్రమాదం



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-జామాల్ కర్ర ట్రాక్టర్ లోడ్ అదుపుతప్పి పల్టీ కొట్టిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... మండల పరిధిలోని అనంతోగు గ్రామ పరిధిలో గల జిన్నెలగూడెం గ్రామంలో ట్రాక్టర్లో చతిస్గడ్ ఆదివాసులు జామాయిల్ కర్ర లోడ్ చేసుకుని తిరుగు ప్రయాణం రోడ్డు ఒంపు భాగం నుంచి రోడ్డు ఎక్కిస్తున్న క్రమంలో అదుపుతప్పి పల్టికొట్టడంతో ట్రాక్టర్ వెనుక భాగంలో కొందరు కూర్చున్నారు. వారిలోని ఇద్దరికీ మడవి మంత్, సోడి భీమ్లా త్రీవ గాయాలయ్యాయి. మిగతావారు సురక్షితంగా బయటపడ్డారు. 108కు సమాచారం అందిన క్షణంలోనే వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న 108 పైలెట్ సిబ్బంది పరమ సునీల్ కుమార్, భాగ్యమ్మ క్షతగాత్రులను వాహనంలోకి ఎక్కించి ప్రధమ చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మహిళలను శాలువలతో సన్మానం - ఎమ్మెల్యే

టేకులపల్లి, సూర్య ( మేజర్ న్యూస్)- మండలంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సర్పంచులను, ఉప సర్పంచులను, మహిళలను శాలువలతో ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదివారం సన్మానించారు. అనంతరం పెగల్లపాడు పంచాయతీలోని రైతు వేదిక లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రతీ మహిళా ఆర్థికంగా బలపడాలని,సమాజంలో గౌరవంగా బ్రతకాలని, మహిళలందరి మొఖంలో చిరునవ్వుండాలనే, ఉద్దేశంతో ఇందిరమ్మ ప్రభుత్వం ,మహిళలకు పెద్దపీట వేస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిందని, అంతేకాకుండా సంక్షేమ పథకాలైన ,ఉచిత బస్సు,వడ్డీ లేని రుణాలు, ఉచిత కరెంటు,గ్యాస్ సబ్సిడీ, ఇందిరమ్మ ఇళ్ళు వంటి అనేక పథకాలను అమలుచేస్తూ ,మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏర్పాటు చేసిన పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొని రైతు వేదిక ఆవరణలో మహిళా లతో కలిసి పరిసరాలను చీపురుతో పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.



## అమాయకులపై కేసులు పెట్టడం సహించం.



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-జిల్లాలో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ అధికారులు అమాయక గిరిజనులను లక్ష్యంగా చేసుకుని కేసులు నమోదు చేయడం సహించమని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ టేకులపల్లి లో గురువారం తెలిపారు. జిల్లాలోని మండల కేంద్రాల్లో వైన్ షాపుల యజమానులు సిండికేట్‌గా ఏర్పడి, ఎమ్ఆర్‌పి కంటే అధిక ధరలకు మద్యం విక్రయిస్తుంటే, టాస్క్ ఫోర్స్ ఎందుకు మౌనంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి తండా, గూడెంలో కిరాణా షాపులు బెల్టు షాపులుగా మారి ,మద్యాన్ని ఏరులై పారుతుందన్నారు. దీనివల్ల మైనర్ పిల్లలు సైతం, మద్యానికి బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు సారాను అరికట్టాలని, ప్రభుత్వం మద్యం అమ్మకాలను ప్రోత్సహిస్తే, ఇప్పుడు సారా కంటే ప్రమాదకరంగా గ్రామాల్లో బెల్టు షాపుల దందా సాగుతోందన్నారు.కొత్తగూడెం పట్టణంలో దర్జాగా బెల్లం, పటిక విక్రయిస్తూ లక్షలు గడిస్తున్న వ్యాపారుల, జోలికి టాస్క్ ఫోర్స్ ఎందుకు వెళ్లడం లేదన్నారు.మూలాలను వదిలేసి, కేవలం అమాయక గిరిజనులపై కేసులు పెట్టి వారి బతుకులను, రోడ్డున పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టాస్క్ ఫోర్స్ అధికారులు ఇప్పటికైనా బెల్లం మాఫియాపై, సిండికేట్ వైన్ షాపులపై, ఊరూరా వెలిసిన బెల్టు షాపులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో, జిల్లా వ్యాప్తంగా భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## భద్రకాళి వీరభద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**- పాల్గొన్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

**-రాష్ట్ర ప్రజలు చల్లగా ఉండాలని ప్రత్యేక పూజలు**





జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)- మండలంలోని బేతాళపాడు గ్రామంలో ఆదివారం భద్రకాళి సమేత వీరభద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో వైరా శాసనసభ్యులు సభ్యులు మాలోతు రాందాస్ నాయక్ పాల్గొన్నారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన వీరభద్ర స్వామి ఆలయంలో దేవతామూర్తుల విగ్రహాలు ప్రతిష్టించిన అనంతరం ఎమ్మెల్యే రాందాసు నాయక్ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.దేవతా మూర్తులు భద్రకాళి వీరభద్ర స్వామి ఆశీస్సులు దీవెలను రాష్ట్ర ప్రజలకు ఎల్లవేళల ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడి పంటలతో వర్ధిల్లాలని ప్రత్యేకంగా పూజలు చేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,సోసైటీ మాజీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి,జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ మధుసూదన్ రావు,మండల ఉపాధ్యక్షులు లకావత్ లచ్చు నాయక్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు గోపు రామకృష్ణ, హరి,మండల మహిళా నాయకురాలు గుగులోత్ ప్రియాంక, బొడ్డు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్తయ్య మృతదేహానికి నివాళులర్పించిన తుళ్లూరి బ్రహ్మయ్య

అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని మల్లెలమడుగు గ్రామానికి చెందిన కొల్లు ముత్తయ్య అకాల మరణం చెందారు. తాను గత మూడు దశాబ్దాలుగా వివాహాలు, శుభకార్యాల్లో బ్యాండ్ మాస్టర్‌గా సేవలందిస్తూ అశ్వాపురం మండలంతో పాటు పరిసర మండలాల్లో ఎంతో మంది ప్రజలకు సుపరిచితుడిగా ముత్తయ్య గుర్తింపు పొందారు.ముత్తయ్య మరణం ప్రాంత ప్రజలకు తీరని లోటని జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మాజీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య ఆయనపార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మొండికుంట మాజీ ఎంపిటిసి కమటం నరేష్, గోడుగర్ల వెంకన్న, బొడ్డు రాములు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ, ఆదివాసి మహిళా సంఘం, ఆదివాసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివాసి మహిళా రాష్ట్ర సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటగా మండల కేంద్రంలోని జవాజీ లక్ష్మీనారాయణ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారీ ప్రదర్శనగా బయలుదేరి సభా ప్రాంగణానికి చేరుకున్నారు. అనంతరం మైపతి వీణా రాణి అధ్యక్షతన ఆదివాసి మహిళా రాష్ట్ర సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన చందా లింగయ్య, రమణాల లక్ష్మయ్య మాట్లాడుతూ నేడు ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు. ఆదివాసి మహిళలు ఈ రోజున ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారని, విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలతో పాటు వ్యాపార రంగంలో ముందుకు దూసుకు వెళ్తున్నారని అన్నారు. కానీ ఐదవ షెడ్యూల్ భూభాగంలో ఉన్నటువంటి మహిళలు అన్ని రంగాలలో వెనక అంజలో ఉన్నారని,ఆదివాసి మహిళలు తమ పిల్లల విషయంలో జాగ్రత్త వహిస్తూ ఆదివాసుల సంస్కృతి సాంప్రదాయాలను వారి యొక్క గోత్రాలను గుర్తుచేయ వలసిన అవసరం ఉన్నదని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీలు తమ పిల్లలకు చదువుల విషయంలో మంచి మంచి స్కూల్లో సీట్లు రావటానికి ట్యూషన్స్ పెట్టించవలసినటువంటి అవసరం ఉన్నదని, కోచింగ్ ఇప్పించవలసిన అవసరం ఉన్నదని అన్నారు. ఆదివాసులకు యువతకు ఉద్యోగాలు రావటానికి తమ తల్లిదండ్రులు కష్టపడి పెద్ద పెద్ద నగరాల్లో కోచింగ్ ఇప్పించి సాధించుకోవాలని






పిలుపునివ్వడం జరిగింది. ఏజెన్సీ ప్రాంతంలో వారసత్వపు హక్కు మహిళలకు సాధించి పెట్టవలసిన అవసరం ఉన్నదని, ఆదివాసి మహిళలు తల్లితండ్రులతో పాటు అత్త మామలతో కలిసి భార్యాభర్తలు కలిసి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తూ తమ కుటుంబాలకి మహిళలు అండగా ఉంటున్నారన్నారు. ఆదివాసీ మహిళల హక్కులకై అంచలంచలుగా పోరాడుతామని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో మత్తు పానీయాల వల్ల అధికంగా నష్ట పోయి ఆరోగ్యం నాశనం చేసుకొని చిన్న వయసులోనే ఆదివాసీలు చనిపోవడం జరుగుతుందని దీనిని అరికట్టుటకై ఆదివాసి మహిళలు సంఘటితమై, చైతన్య పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం తుడుం దెబ్బ కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి, లింగగూడెం సర్పంచ్ ను తుడుం దెబ్బ రాష్ట్ర, జిల్లా నాయకత్వం జాతీయ నాయకత్వం, ఆదివాసి మహిళా సంఘం రాష్ట్ర ,జిల్లా నాయకులు గుండాల మండలం కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వట్టం నారాయణ తుడుం దెబ్బ మాజీ అధ్యక్షులు, పొడెం రత్నం తుడుం దెబ్బ కోకన్వీనర్, కబ్బాక శ్రావణ్ కుమార్ తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,కొమరం లక్ష్మీకాంత ఆదివాసి మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,దానసరి రామమూర్తి తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు, వట్టం కన్నయ్య తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు, చింత కృష్ణ తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి ,పూనమ్ శ్రీనివాస్ ప్రచార కార్యదర్శి, పూణెం బాలకృష్ణ తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు, తంగేళ్ల భద్రయ్య తుడుం దెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి, వరుస శ్రీనివాస్ తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు, చెరప లలిత ఆదివాసి మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, పోశెట్టి అనసూర్య ఆదివాసి మహిళా సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు, చింత రీనాప్రియాంక మహిళా సంఘం కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి, కోటెం ప్రమీల ఆదివాసి మహిళా సంఘం మహబూబాద్ జిల్లా అధ్యక్షురాలు, నారాయణమ్మ ఆదివాసి మహిళా సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ,వజ్జ ఎర్రయ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు, ,ఈసం సాంబయ్య జిల్లా నాయకులు, గోవింద నరసింహారావు గుండాల మండల అధ్యక్షులు, మోకాల మహేందర్ గుండాల మండల ప్రధాన కార్యదర్శి, కల్తి మల్లయ్య జిల్లా ఉపాధ్యక్షులు మోకాలు ప్రభాకర్, మోకాల రాఘవులు, కుంజ ప్రసాద్ ,పూనం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర గొప్పది



**–మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్**

ఇల్లందు ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్)– సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అన్నారు.జెకె కాలనీలోని టిఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలో హరిప్రియ మాట్లాడారు.పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో మహిళల అభ్యున్నతి కోసం అమలు చేసిన పనులు అభివృద్ధి కార్యక్రమాలు వారి సాధికారకతకు ఎంతగానో దోహదం చేశాయని గుర్తు చేశారు. మహిళల ఆరోగ్యం రక్షణ సంక్షేమంతో పాటు పలు కీలక అభివృద్ధి పథకాల్లో ఆనాటి తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ మహిళలకే ప్రాధాన్యతను ఇచ్చామన్నారు. మహిళల కోసం కల్యాణ లక్ష్మి పథకం షాది ముబారక్ వంటరి మహిళలకు ఆసరా పెన్షన్లు వంటి అనేక సంక్షేమ పథకాలతో పాటు గర్భిణీ స్త్రీ గా ఉన్న మహిళకు కేసిఆర్ కిట్ కూడా అందించి, ఒక మహిళ గర్భంలో పురుడు పోసుకున్న పసి శిశువు దగ్గర నుంచి గురుకులాల వరకు గురుకులాల నుంచి వారి వివాహంతో కళ్యాణ లక్ష్మి పథకాన్ని అందించి అనేక సంక్షేమ పథకాల అమలు చేశారని వాటితో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కూడా కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా సంఘం అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి, మండల నాయకురాలు రేణుక, 18 వార్డు కౌన్సిలర్ పాబోలు స్వాతి కిరణ్, మాజీ కౌన్సిలర్లు కటకం పద్మావతి, తోట లలిత శారద, వంగుడోత్ తార,ఇల్లందు పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి కొక్కు సరిత, ఉపాధ్యక్షురాలు కడగండ్ల నారాయణమ్మ, పింకీ లోదు, నూర్జహాన్, సంతోషి పాసి, రెహానా, సల్మా,సులోచన, ఎండి అనీఫ్, ఎస్.కె గౌసియా, ఎస్.కె అన్వర్బీ మండల నాయకురాలు తాటికొండ మౌనిక, ఈసం రాజేశ్వరి,మహిళా విభాగం, అభిమానులు పాల్గొన్నారు.

# పండిట్, పీఈటీ పోస్ట్ లను వెంటనే ఉన్నతీకరించాలి

**– కాంట్రాక్ట్ రెసిడెంట్ టీచర్లను రెగ్యులరైజ్ చేయాలి**



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో నిర్వహింపబడుతున్న పాఠశాలలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల, పాఠశాలల, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 10న హైదరాబాద్ లోని గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్నామని, ఈ నిరసన ప్రదర్శనకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలిరావాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మూడు దశల పోరాట కార్యక్రమాలను పొందుపరుస్తూ గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కు ప్రత్యక్ష చర్య నోటీసును ఇవ్వడం జరిగిందని, మొదటి దశలో రాష్ట్రవ్యాప్తంగా 2025 నవంబర్ 12,13 తేదీలలో గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలల ముందు ఉపాధ్యాయులు నిరసన ప్రదర్శనలు నిర్వహించడం జరిగిందని, రెండవ దశ గత నెల 26న ఐటీడీఏ భద్రాచలం ప్రాజెక్టు అధికారి కార్యాలయం ముందు నిరసన తెలిపి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఇచ్చామన్నారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలల్లోని పండిట్, పీఈటీ పోస్టులను స్కూల్ అసిస్టెంట్ లుగా ఉన్నతీకరించి వెంటనే పదోన్నతులు కల్పించాలని, కాంట్రాక్టు రెసిడెంట్ టీచర్లను రెగ్యులరైజ్ చేసి,టైం స్కేళ్లను వర్తింపజేసి, ప్రతి నెల మొదటి తేదీన వేతనాలు చెల్లించాలని, బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలను 10వ తరగతి వరకు అప్ గ్రేడ్ చేయాలని, అన్ని సబ్జెక్టులకు టీచర్లను నియమించాలని, ప్యాటర్న్ ప్రకారం ఉపాధ్యాయ పోస్టులను మంజూరు చేయాలని, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని, అన్ని జిల్లాల్లో ఒకే విధమైన పరిపాలన, పర్యవేక్షణ, అకడమిక్ విధానం అమలు చేయాలని, పాఠశాలల్లో సర్వీస్ పర్సన్లను నియమించాలని, వసతి గృహాలకు హాస్టల్ వెల్ఫేర్ అధికారుల పోస్టులు మంజూరు చేయాలని, గిరిజన సంక్షేమ శాఖ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు పీఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలని కోరుతూ ఈ నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ నిరసన ప్రదర్శనకు పండిట్లు, పీఈటీలు, సీఆర్టీలు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

# నవ వధూవరుల లను ఆశీర్వదించిన లేళ్ల వెంకటరెడ్డి



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)మండలంలో రోడ్డు మాచినేనిపేట తండా గ్రామంలో లకావత్ లచ్చిరాం నాయక్ లక్ష్మి ల కుమార్తె వివాహ రిసెప్షన్ వేడుక ఆదివారం జరిగింది.ఈ వేడుకకు ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకట రెడ్డి హాజరై నూతన వధూవరులైన గాయత్రి కోటేష్ లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వెంగన్న పాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదరావు,తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల నరసింహారావు,లేళ్ల గోపాల రెడ్డి,కొలిపాక బాబురావు,గుగులోత్ ప్రియాంక,రాంబాబు, మంద కిషోర్, రవికుమార్,ముకేష్ తదితరులు పాల్గొన్నారు.



# సమాజాభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారు

**- విద్య, ఉపాధి, రాజకీయ, సామాజిక సేవ వంటి రంగాల్లో ప్రతిభ**
**- కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్ని**



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- మారుతున్న ఆర్థిక పరిస్థితులతో పాటు మహిళలు తమ కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజాభివృద్ధికి కూడా కీలకపాత్ర పోషిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ ( చిన్ని) పేర్కొన్నారు. ఆదివారం కోనేరు చిన్ని ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. సర్పంచ్ బానోతు రాణి, శ్రీనగర్ మాజీ ఎంపీటీసీ కొల్లు పద్మ,లక్ష్మీదేవిపల్లి ఎంపీటీసీ తేజావత్ భద్రమ్మ,అంగన్వాడి టీచర్లు పుష్ప, అంజలి, విజయశ్రీ, అశ్విని, అంజమ్మ, విజయలక్ష్మి, చిన్న దేవి, శ్రీలత, పుష్పలతామని, గంగలను శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం కోనేరు చిన్ని మాట్లాడుతూ మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధికి కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని విద్యా ఉపాధి రాజకీయాలు సామాజిక సేవ వంటి అన్ని రంగాల్లో మహిళలు తన ప్రతిభను నిరూపిస్తూ ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. మహిళ సాధికారత, సమాజ అభివృద్ధికి పునాది అని మహిళలు ధైర్యంగా తమ లక్ష్యాలను సాధించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. అమ్మగా, అక్కగా,చెల్లిగా, బిడ్డగా,ప్రతి ఒక్క పాత్రలో నిమగ్నమై ఆ పాత్రకు తగ్గట్టుగా నడుచుకుంటూ కుటుంబానికి సమాజానికి మంచి పేరు తెచ్చే విధంగా ఉన్నారని పేర్కొన్నారు. మహిళలను చూస్తే చాలా గర్వంగా ఉంటుందని వివరించారు. మరొక్కసారి తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులందరికీ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోకార్పొరేటర్లు రావి రాంబాబు, హరిహర యాదవ్, కొండలరావు, బావ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వము నుంచి సింగరేణి రావలసిన బకాయిలను రాబట్టాలి

**- బకాయిలను చేపట్టి సింగరేణి రక్షించాలి**
**- సింగరేణిని రక్షించాలని సంస్థ సీఎండి కి సిఐటియు వినతి**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- ప్రభుత్వ రంగసంస్థ అయినా సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావలసిన బకాయిలను రాబట్టాలని సిఐటియు అనుబంధ సింగరేణి కాలనీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మంద నరసింహారావు కోరారు. ఈ మేరకు శనివారం సింగరేణి సంస్థ నూతన సీఅండ్ ఎండిగా బాధ్యతలు చేపట్టిన తొలిసారి గా కొత్తగూడెం పర్యటన కు వచ్చిన జ్యోతిబుద్ధ ప్రకాష్ జ్యోతి కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావలసిన సుమారు రు. 48 వేల కోట్ల బకాయిలను రాబట్టి సింగరేణి సంస్థలు పరిరక్షించాలని కోరారు. అంతేగాక కోల్ బ్లాకులు, సత్తుపల్లి ఓసి త్రీ,కోయగూడెం ఓసి త్రీ, మణుగూరు ఓసి టు ఎక్స్టెన్షన్ బ్లాకు, తాటిచెర్ల టు బ్లాకులను, ఇల్లందు పూసపల్లి ఓసి బ్లాక్ కొత్తగూడంలో వీకే 7 ఓసి బ్లాక్‌లను అలాగే నైనీ ప్రాజెక్టును కూడా సింగరేణి కార్మికులతోనే నడిపించాలని వినతి పత్రంలో కోరారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే స్పెషల్ రిక్రూట్మెంట్ ద్వారా ప్రాజెక్టును సింగరేణి సంస్థ ద్వారానే నడిపించటంతో సింగరేణి మనుగడ కొనసాగుతుందని అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నుండి సింగరేణికి రావలసిన కోల్ బకాయిలు దాదాపు రూ.48 వేల కోట్లకు పైగా రాబెట్టేందుకు కృషి చేయాలని తెలిపారు. సింగరేణి ఆర్థిక పరిస్థితుల నుండి బయటికి తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు వై వెంకటేశ్వరరావు గడల నరసింహారావు, నిమ్మల గడ్డ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురు దెబ్బ

**- కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉర్దూగర్ మాజీ డైరెక్టర్ మజీద్**



కొత్తగూడెంసింగరేణి,సూర్య (మేజర్‌న్యూస్)- కొత్తగూడెం జిల్లాలో టిఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురు దెబ్బ తగిలింది.ఆ పార్టీ ఉర్దూగర్ మాజీ డైరెక్టర్ మైనార్టీ నాయకులు మజీద్ 17వ కార్పొరేషన్ సీనియర్ నాయకులతో, తన అనుచరులతో కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి డిసిసి అధ్యక్షురాలు దేవి ప్రసన్న, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ చీకటి కార్తిక్, వైస్ ప్రెసిడెంట్ రజాక్‌లు పార్టీ ఖండాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మజీద్ మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి, జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై రోజురోజుకు కాంగ్రెస్ పార్టీ మీద ప్రజలకు నమ్మకం, ఆదరణ పెరుగుతోందన్నారు. అంతేగాక అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి నిరుపేదల జీవితాల్లో వెలుగు నిలుపుతున్న కాంగ్రెస్ పార్టీ మీద నమ్మకంతో జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి పదం లో నడిపిస్తున్న పొంగులేటి నాయకత్వంలో తామంతా పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు పని చేయడం కోసం పార్టీలో చేరుతున్నామన్నారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పథకాలు ప్రజలందరికీ అందజేస్తూ అన్ని వర్గాల వారికి సహాయ సహకారాలు అందజేస్తూన్నారని పేర్కొన్నారు. అంతేగాక వారి అభివృద్ధికి పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని,జిల్లాను కంటికి రెప్పలా కాపాడు తూ జిల్లాను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలబడే నాయకులు పొంగులేటి అని పార్టీలో చేరిన వారికి సమచిత గౌరవం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లోఉర్దూగర్ మాజీ డైరెక్టర్ మజీద్, నాగేశ్వర రావు, అక్బర్, చంద్రమౌళి, సమీర్, మైనుద్దీన్, జానీ పాష, జెట్టి మోహన్, శివాలు, దాట్ల సందీప్ బత్తిని రాజశేఖర్, విశ్వనాథ్, రామవరం పాషా, మధు,చిరంజవి, 16 వార్డ్ సన్నీ,ఈశ్వర్ ,సంజయ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మహిళలు.. మహారాణులు

**-ఘనంగా మహిళా దినోత్సవం**



మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం మణుగూరు విలేకరుల ఆధ్వర్యంలో మణుగూరు పట్టణంలోని రేణుక అక్షర మహిళా మండలి సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ప్రస్తుతం రాజకీయ, ప్రభుత్వ ప్రైవేట్ రంగాలతో పాటు అనేక సేవా కార్యక్రమాలలో మహిళలు ముశీదుంటున్నారని జర్నలిస్టులు అన్నారు. ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు ఎండి షబానా కోరి శ్యామల కన్నాపురం వసంత దేరంగుల సుజాత రెడ్డిబోయిన రేణుక కన్నాపురం శైలజ,నాగేశ్వరమ్మ, స్వరూప , సౌజన్య డాకూరి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-జిల్లాలో సీనియర్ దంత వైద్యులు డాక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఆదివారం దారా ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో దాదాపు 100 మందికి పైగా మహిళలు పాల్గొని ఒకరికొకరు మహిళా దినోత్సవ వేడుకలు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అంతేగాక ఆటపాటలు, వినోద కార్యక్రమాలతో ఈ వేడుకలు ఎంతో ఉత్సాహభరితంగా సాగాయి. హాజరైన మహిళలు అందరూ ప్రారంభం నుండి ముగింపు వరకు ఈ కార్యక్రమాన్ని ఆనందంగా జరుపుకున్నారు. మహిళల ప్రతిభను ప్రోత్సహించేలా వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు కూడా అందజేశారు. ఈ కార్యక్రమం మహిళల ఐక్యతను, ఉత్సాహాన్ని ప్రతిబింబిస్తూ అందరికీ మరపురాని అనుభూతిని కలిగించింది.



# మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి.

**- మహిళలు పనిచేసే ప్రాంతాలలో కనీస సౌకర్యాలు కల్పించాలి.**
**- టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా దుర్గా భవాని**



కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)- తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యాలయం టీచర్స్ భవన్ లో జిల్లా కార్యదర్శి ఎం పద్మారాణి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ చైతన్య సదస్సు జరిగింది. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా దుర్గ భవాని పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళ నేడు అన్ని రంగాలలో ముందుకెళు న్నప్పటికీ ఇంకా మహిళలు అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని, సోషల్ మీడియా రూపంలో మహిళలు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలలో ప్రధానంగా వారు పనిచేసే ప్రాంతాలలో సరైన సౌకర్యాలు లేక అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మహిళ అక్రమ రవాణా వంటి అనేక దాడులు ఇంకా మహిళలపై జరుగుతున్నాయని ఆవేదన చెందారు. అయితే వాటిని కట్టడి చేయడం కొరకు కఠిన తరమైన చట్టాలను చేయాలని కోరారు. బయట మహిళా చైతన్యం కలిగించేలా కార్యక్రమాలను ప్రభుత్వాలు రూపొందించాలని కోరారు. ఈ మహిళా చైతన్య సదస్సులో జిల్లా ఉమ్మడి పరీక్షల కార్యదర్శి నీరజ, కొత్తగూడెం ఎంఈఓ మధురవాణి , సుజాతనగర్ ఎంఈఓ లీలా, సదస్సులో పాల్గొని మాట్లాడారు. వారు మాట్లాడుతూ మహిళా చైతన్యం పెరగాలని, సమాజంలో మహిళ పాత్ర చాలా గొప్పదని తెలిపారు. ఈ సమస్యలు ప్రభుత్వ వైద్యశాల ఆర్థోపెడిక్ వైద్యులు వైస్.శ్రావణి మాట్లాడుతూ ఎముకలకు సంబంధించిన సమస్యలు రాకుండా ఉండడానికి తీసుకోవలసిన ఆహారం వంటి విషయాలను వివరించారు. ఈ సదస్సు సందర్భంగా మహిళలకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. గెలుపొందిన విజేతలకు బహుమతులు హాజరైన అతిథుల చేత అందించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్ కృష్ణ, మహిళా ఉపాధ్యాయులు జానకి, వెంకటమ్మ, స్వర్ణలత, పద్మ, వసుంధర, భవాని, తులసి, వాలమ్మ, ఆర్ నాగ జ్యోతి, వెంకటమ్మ,రజియా బేగం,జిల్లా ఉపాధ్యక్షులు ఎం రాజయ్య,జిల్లా కోశాధికారి ఎస్ వెంకటేశ్వర్లు, జిల్లా ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ డి దాసు, మండల బాధ్యులు రాందాస్, జి నాగేశ్వరావు, లక్ష్మణ్, ఎన్. కిరణ్,రాజారావు, లక్ష్మణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సేవా భావానికి మత సామరస్యానికి చక్కటి నిర్వచనం రంజాన్ మాసం.

**- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు,సాబీర్ పాషా**



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- సేవా భావానికి, మతసామరస్యానికి ఒక్కటి నిర్వచనం రంజాన్ పర్వదినం అని శాసనసభ్యులు కోణం నేను సాంబశివరావు, జిల్లా సిపిఐ కార్యదర్శి శామీర్ పాష లు పేర్కొన్నారు. ఆదివారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నీ ఓల్డ్ డిపో మసీదు నిర్వాహకులు ఆదివారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని మాట్లాడారు. రంజాన్ నెలలో జకాత్ ఆచరించాలని ఖురాన్ బోధిస్తుందని స్తోమత కలిగిన ప్రతి ఒక్క ముస్లిం సోదరులు, సోదరీమణులు వారి సంపాదన నుంచి నిర్ణీత మొత్తాన్ని జకాత్ రుపంలో రెండున్నర శాతం నిరుపేదలకు దానం చేయాలని సూచించారు.అల్లా రక్షణ, కరుణ అందరు పొందాలని అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ నెల శుభాకాంక్షలు తెలిపారు. ఇఫ్తార్ విందు కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, మసీదు కమిటీ అధ్యక్షులు రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి, మాజీ కౌన్సెలర్ ఎండీ యూసఫ్ గౌస్ భాయ్, రంజాన్ ఖాన్, జాఫర్ ఖురేషి, జానీ, తాజుద్దీన్, జమాల్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారికతోనే సమాజ అభివృద్ధి - ఎస్పీ రోహిత్ రాజు



**-జిల్లా పోలీసు శాఖలో మహిళా అధికారులు,సిబ్బంది అందిస్తున్న సేవలు అభిందనీయం**

భద్రాచలం ఆర్ సి, సూర్య( మేజర్ న్యూస్)- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళామణులకు శుభాకాంక్షలు తెలిపారు.పోలీస్ శాఖలో పురుషులతోపాటు సమానంగా విధులు నిర్వర్తిస్తూ మహిళా అధికారులు,సిబ్బంది సమర్థవంతంగా తమ వంతు పాత్రను పోషిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. కుటుంబ బాధ్యతలతో పాటు విధి నిర్వహణలో కూడా పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న మహిళామణులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేసారు.

**-జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ సూచనలతో సబ్ డివిజన్ల వారీగా పోలీస్ శాఖలో పనిచేస్తున్న మహిళా అధికారులు, సిబ్బందిని అధికారులు ఘనంగా సన్మానించారు. భద్రాచలం సబ్ డివిజన్లో పోలీస్ శాఖలో పనిచేస్తున్న మహిళ పోలీస్ అధికారులు, సిబ్బందిని ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. కొత్తగూడెంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్లో డిఎస్పి ఆదినారాయణ ఆధ్వర్యంలో సబ్ డివిజన్లోని మహిళా పోలీస్ అధికారులు,సిబ్బందిని ఘనంగా సత్కరించారు. పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో సబ్ డివిజన్లో విధులు నిర్వర్తించే మహిళా అధికారులను డిఎస్పీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**-వృద్ధులను సన్మానించిన బిజెపి నాయకురాలు గాయత్రి**



కొత్తగూడెం ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)-అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పునర్కరించుకుని బిజెపి నాయకురాలు సముద్రాల గాయత్రి ఆధ్వర్యంలో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఆదివారం కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్, గాజులరాజం బస్తి పరిధిలో 60 సంవత్సరాలు దాటిన వృద్ధ మహిళలకు పట్టు శాలువా కప్పి వారికి నూతన వస్త్రాలని అందజేశారు. ఈ సందర్భంగా సదరు మహిళల చే ఆశీస్సులు తీసుకుని అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా గాయత్రి మాట్లాడుతూ సమాజంలోని ప్రతి రంగంలో తమ ప్రతిభను చాటుతూ దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. నారీ శక్తులుగా ప్రతి రంగంలో రాణిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సమాన అవకాశాలు, మహిళా సాధికారత సాధించేందుకు ప్రతి ఒక్కరం పునరంకితమవుదామని వివరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ సీనియర్ సిటిజన్ మహిళలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# పిఆర్ టీ యు ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలు




కొత్తగూడెం,సూర్య (మేజర్న్యూస్) - పిఆర్టియు మహిళా విభాగం ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఆదివారం ఆ సంఘం కార్యాలయంలో మహిళా విభాగం నాయకులు బి .ద్రౌపతి,మాధవిలత , దుర్గారాణి ఆధ్వర్యంలో ఘనంగా ఆటల,పోటీలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి .వెంకటేశ్వరరావు(డీ ),బి .రవి పాల్గొని మాట్లాడుతూ మహిళ అన్ని రంగాలలో ముందుండి తమ హక్కులు సాధన కోసం పోరాటానికి సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. చుంచుపల్లి, సుజాతనగర్ మండలాల విద్యాశాఖ అధికారులు నిరజ, నీలా, పాల్గొన్న ఈ కార్యక్రమంలో అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు బి .హీరాలాల్ ,బి .మోహన్ ,బి .నగేష్ , బి.సీతారాం,బి .కిషన్, వరప్రసాద్ , హరి ప్రసాద్, షఫీ,రామారావు కె. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

సోమవారం 09, మార్చి 2026

# సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర వెలకట్టలేనిది

**-ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**





**మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్ )-** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మణుగూరు మండలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మహిళలను శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా మహిళల సేవలను ప్రశంసిస్తూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని ఎమ్మెల్యే తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు రావాలని, వారి అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు.మహిళల సాధికారతతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొంటూ మహిళలు విద్య, ఉపాధి, స్వయం ఉపాధి రంగాల్లో మరింత పురోగతి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, గుట్ట మల్లారం సర్పంచ్ కారం పూజిత, కూనవరం సర్పంచ్ ఏనిక శ్వేత, బోటి గూడెం ఉప సర్పంచ్ ధనలక్ష్మి, వార్డు సభ్యులు కొలపిన్నీ మానస, కృష్ణవేణి, చీమల వరాలు, బుగ్గ సర్పంచ్ మాధవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోలమూరి రాజు, జీవి, అబ్దుల్లా, వరలక్ష్మి, కోర్లకుంట అప్పారావు, మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

**-సమాజ ప్రగతిలో మహిళలదే కీలకపాత్ర**
**-ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ నాగుల జ్యోతి**



మణుగూరు, ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మణుగూరులో ఆదివారం స్థానిక గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల లో 'యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎయిడ్ సంస్థ నాగుల జ్యోతి ముఖ్య నిర్వాహకులుగా వ్యవహరించారు.?ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లోనూ పురుషులతో సమానంగా రాణిస్తూ దేశాభివృద్ధిలో కీలక భాగస్వాములవుతున్నారని కొనియాడారు. కేవలం వంటింటికే పరిమితం కాకుండా, ఆకాశమే హద్దుగా నేటి మహిళలు దూసుకుపోతున్నారని హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థి దశ నుంచే బాలికలు తమ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఆత్మవిశ్వాసంతో లక్ష్యాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. ?సమాజంలోని వివిధ రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న మహిళలను గుర్తించి, వారిని 'ఎయిడ్' సంస్థ తరపున ఘనంగా సత్కరించారు. శాలువాలు కప్పి, జ్ఞాపికలతో వారి ప్రతిభను కొనియాడారు. ఈ సన్మానం తమ బాధ్యతను మరింత పెంచిందని పురస్కార గ్రహీతలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ వేడుకల్లో ఏజిహెచ్ఎస్ ఆశ్రమ గర్ల్స్ హై స్కూల్ ఉపాధ్యాయులు మహాలక్ష్మి, ఐ. రాణి, ఏ. రాజ్యలక్ష్మి, సుబ్బలక్ష్మి, పద్మావతి, ప్రభుత్వ సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ ఐ.సి.డి.ఎస్ ప్రతినిధి కె. సుమ, బీసీ హాస్టల్ నిర్వాహకురాలు దుర్గ, అడ్వకేట్ దాసరి కవిత, ఎన్. జ్యోతి, డి.మౌనికలతో పాటు పాఠశాల సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ కృష్ణ విగ్రహ ప్రతిష్ట

**-ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే పాయం**





మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- మణుగూరు మండలం సుందరయ్య నగర్‌లో నిర్వహించిన దశావతార శ్రీకృష్ణ పరమాత్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.ఆదివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీకృష్ణ పరమాత్మ ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే భక్తులతో కలిసి పూజల్లో పాల్గొని, ప్రాంత ప్రజలకు శాంతి, సౌభాగ్యం కలగాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు , కరకగూడెం మండల అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్,14 టైర్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి,గుట్ట మల్లారం సర్పంచ్ కారం పూజిత, సమితి సింగారం ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సిరియాల చైతన్య నాయుడు, బొగ్గు ముఠా అధ్యక్షులు నిరుడు రాంబాబు, సాదిని సీతయ్య, అబ్దుల్లా, బానోత్ లక్ష్మణ్, రామ్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తడి, పొడిచెత్తపై అవగాహన సదస్సు



ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)- ప్రజా పాలన ప్రగతి 99 రోజుల కార్యచరణలలో భాగంగా 22వ వార్డు లో తడి, పొడి చెత్త పై మున్సిపల్ కమిషనర్ గణేష్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతిరోజు ఉదయం తడి పొడి చెత్తలను వేరు చేసి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు అందజేయాలని బయట ప్రదేశాలలో చెత్తను వేయరాదని సూచించారు. 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్ గతంలో ఇచ్చిన తడి పొడి చెత్త డబ్బాలు పాడైపోయాయని, 22వ వార్డుకు 1500 నూతన తడి పొడి చెత్త డబ్బాలను అందించాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ రజిని, జవాను కళ్యాణ్, వర్క్ ఇన్స్పెక్టర్ కృష్ణ, ప్రవీణ్, ఆర్.పి. దొరపల్లి మమత, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు ను కలిసిన మాజీ సొసైటీ డైరెక్టర్ సత్యనారాయణ



దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) - మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ జలగం వెంగళరావు తనయుడు మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు ను దమ్మపేట మాజీ సొసైటీ డైరెక్టర్, గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ చిన్న శెట్టి సత్యనారాయణ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. సత్తుపల్లి మండలంలోని బుగ్గపాడు గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు బంధువు శీను బాబు నివాసానికి జలగం రాగా ఆయన ను కలవడానికి చిన్న శెట్టి వెళ్లారు. ఈ సందర్భంగా ప్రస్తుత రాజకీయ పరిస్థితులను గ్రామ అభివృద్ధిని గురించి జలగం వెంకటరావు చిన్న శెట్టి సత్యనారాయణ ను అడిగి తెలుసుకున్నారు. చిన్న శెట్టి సత్యనారాయణ తో పాటు జలగం వెంకటరావును కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పందేటి వెంకటేశ్వరరావు, పిరుమళ్ల కృష్ణ, పాస్టర్ దేవయ్య, లు ఉన్నారు.

## ముత్యాలమ్మ-పోచమ్మ తల్లి ఆలయంలో అన్నదానానికి మాదినేని సతీష్ బియ్యం వితరణ

జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలోని ముత్యాలమ్మ-పోచమ్మ తల్లి దేవాలయంలో అన్నదానానికి జూలూరుపాడు గ్రామానికి చెందిన ప్రముఖ రాజకీయ నాయకులు మాదినేని సతీష్ దంపతులు ఆదివారం 25 కేజీల బియ్యాన్ని ఆలయ నిర్వాహకులు కొంతం సత్యనారాయణ,భారతమ్మ లకు అందచేసారు.అమ్మవార్ల 14వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించనున్నారు.పూజల అనంతరం మధ్యాహ్నం భక్తులకు తీర్థ ప్రసాదాలు,నారాయణ సేవలో భాగంగా అన్నదానం ఏర్పాటు చేయనున్నారు.ఈ సందర్భంగా జూలూరుపాడు మండలానికి చెందిన భక్తుడు సతీష్ తన వంతుగా బియ్యాన్ని అందజేసి, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మద్దెబోయిన ప్రసాద్, మద్దెబోయిన కుమార్, సింహాచలం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# కొత్తగూడెం కార్పొరేషన్ అభివృద్ధికి సహకరించాలి

**- బొగ్గు ఉత్పత్తి తో పాటు కార్మిక వర్గం సంక్షేమానికి పెద్దపీట వేయాలి**
**- దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలి**
**- సింగరేణి సి అండ్ ఎం డి డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి ని కలిసిన ఎమ్మెల్యే కూనంనేని**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- నూతనంగా ఏర్పడ్డ కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి సింగరేణి సంస్థ ద్వారా సహకరించాలని, ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం సింగరేణి సీ అండ్ ఎండిగా బాధ్యతలు చేపట్టిన తొలిసారిగా కొత్తగూడెం వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే ఆయనను కలిసి వినతిపత్రం అందించారు. అంతేకాక సింగరేణిలొ బొగ్గు ఉత్పత్తితో పాటు కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేయాలని సూచించారు.దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కూనంనేని కోరారు. సింగరేణి లో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కొత్తగూడెం శాసనసభ్యులు,సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు.ముఖ్యంగా కొత్త కోల్ బ్లాకుల సాధనకు, కార్మికుడికి స్వంత ఇంటి పథకాన్ని అమలుచేసి,ప్రతి కార్మికుడికి రూ 30లక్షల వడ్డీలేని రుణం ఇవ్వాలని కోరారు.అదేవిధంగా పెర్క్స్ పై ఇన్ కం టాక్స్ యాజమాన్యమే చెల్లించాలని, అనారోగ్యం వల్ల కార్మికులు చాలా మంది మెడికల్ బోర్డు కు దరఖాస్తు చేసుకొని సంవత్సరాలు గడిచినా ఇప్పటి వరకు మెడికల్ బోర్డుకు పిలువ కుండా కాలయాపన చేస్తూ కార్మికుల ను యాజమాన్యం ఇబ్బందులకు గురిచేస్తుందని అ వినతిపత్రంలో వివరించారు కాబట్టి ఏ.సి.బి విచారణతో సంబంధం లేకుండా పాత పద్ధతిలో మెడికల్ బోర్డు నిర్వహించాలని, మారుపేర్లు ఉన్న ఉద్యోగుల డిపెండెంట్ల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, రిటైర్డ్ కార్మికుల పెన్షన్ పెంచాలని కోరారు. అదేవిధంగా నూతనంగా ఏర్పడ్డ కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మౌలిక వసతులకు,చుట్టుపక్కల గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి కొత్తగూడెం అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా, ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికుల జీతాలు పెంచాలి

**-ఈఎస్ఐ అమలు చేయాలీ**
**-సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘం( సిఐటియు) నేతలు**
**-సింగరేణి సీ అండ్ ఎండి బుద్ధ ప్రకాష్ జ్యోతికి వినతి పత్రం అందజేత**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచడంలో కోలిండియా ఒప్పందాలను అమలు చేయడంలో , కార్మిక చట్టాలు చట్టబద్ధ సౌకర్యాలు అమలు చేయడంలో సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కోల్ ఇండియా యాజమాన్యం తీర్మానించిన విధంగా అమలు చేయడం లేదన్నారు. జేబీసీసీఐ స్థాయిలో కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు నిర్ణయించిందని, వీటిని ఇప్పటివరకు సింగరేణి యాజమాన్యం అమలు చేయడం లేదన్నారు. కోల్ ఇండియాలో కాంట్రాక్టు కార్మికుడికి రోజుకు రూ 1285 చెల్లిస్తుంటే, సింగరేణిలో రూ 541 మాత్రమే చెల్లిస్తున్నారని సిఎన్ఎండి కి వివరించారు. దీని ఫలితంగా ప్రతి సింగరేణి కార్మికుడు రోజుకి రూ 748 లు నెలకు రూ 19,344 నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంలో మరణించిన కాంట్రాక్ట్ కార్మికులకు కోలిండియాలో 15 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లిస్తుంటే, సింగరేణిలో ఒక్క రూపాయి కూడా చెల్లించడం లేదన్నారు . చట్టబద్ధమైన సౌకర్యాలు క్యాంటీన్ ఏర్పాటు సెలవులు తదితర సమస్యలు ఏ ఒక్కటి సింగరేణిలో అమలు చేయడం లేదన్నారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై జాయింట్ యాక్షన్ కమిటీగా 2022 సెప్టెంబర్ 9 నుండి 26 వరకు 18 రోజుల పాటు సమ్మె జరిగిన అనంతరం 28 - 9- 2022న డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో ఒప్పందం జరిగిందన్నారు .ఈ ఒప్పందంలో కొన్ని అంశాలు నేటికీ అమలు కాలేదని గుర్తు చేశారు. సింగరేణి ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ ప్రైవేటు రంగా సంస్థలు ఎన్ ఎం డీసీ, ఎన్టిపిసి, ఐటీసీలలో పాటు విశాఖ స్టీలు ప్లాంట్ ఏపీఎంబీసీ పరిశ్రమలలో కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనము జీవో కి అదనంగా రు. 3000 నుండి రు.5000 అదనంగా చెల్లిస్తున్నారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో కొత్తగా సీఎన్ఎండిగా బాధ్యతలు చేపట్టిన తమరు తక్షణమే దృష్టిసారించి సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచేలా, ఈఎస్ఐ తదితర సమస్యలు పరిష్కరించేలా కృషి చేయాలని కోరారు. సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు ప్రతినిధి బృందం నేతలు కూలంకషంగా అన్ని విషయాలు సిఎన్ఎండి కి వివరించిన అనంతరం సానుకూలంగా స్పందించిన సీఎన్ఎండి మాట్లాడుతూ సిఐటియు నాయకులు ఇచ్చిన సమస్యలపై వినతిపత్రంపై క్షుణ్ణంగా అధ్యయనం చేసి అవకాశమున్న మేరకు సమస్యలు పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ వినతి పత్రాన్ని అందజేసిన వారిలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు, జిల్లా నాయకులు కే బ్రహ్మచారి భూక్యా రమేష్ పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు ను మర్యాదపూర్వకంగా కలిసిన కిరణ్

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- బీఆర్ఎస్ యువ నాయకులు మిట్టపల్లి కిరణ్ ఆదివారం ఎంపీ వద్దిరాజు రవిచంద్రను హైదరాబాద్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వద్దిరాజు మాట్లాడుతూ కొత్తగూడెంలో బిఆర్ఎస్ పటిష్టత పై సంస్థాగత కార్యక్రమాల పై పలు సూచనలు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు.ఎంపీ ని కలిసిన వారిలో నాయకులు అఖిల్,జాఫర్,చారి,రకీబ్, ఉమాశంకర్,సాయి,కిరణ్ తదితరులు ఉన్నారు.



# మహిళలతోనే బలమైన దేశం నిర్మాణం అవుతుంది



**- తోట దేవి ప్రసన్న, కోనేరు చిన్ని**

కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)- అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు కొత్తగూడెం 59, 55 డివిజన్ లో ఆదివారం ఘనంగా జరిగాయి. మహిళ దినోత్సవం మహిళా శక్తిని, కృషి, సామాజికసాధికారత, విద్య, ఆరోగ్యం, ఆర్థిక స్వావలంబనపై దృష్టి సారించి వివిధ కార్యక్రమాలు, చర్చలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. మహిళల సాధికారత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న పథకాలు మార్గదర్శకాలు నిర్ణయించబడ్డాయని ఈ దినోత్సవం మహిళలలో ఉత్సాహాన్ని, ఐక్యతను పెంచిందని పలువురు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని) మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 8న ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపు కోవడం జరుగుతుందన్నారు .మహిళల సాధికారత, సమాన హక్కులు, విజయాలను గుర్తించే ఈ రోజు మన కొత్తగూడెంలో కూడా ఘనంగా జరిగిందని పేర్కొన్నారు. మహిళలు మన సమాజం గుండె, దేశ శక్తి. అమ్మలు, అక్కలు, సోదరీలు కుటుంబం నుండి సమాజం వరకు ముందుండి మార్గదర్శకులు చూపిస్తున్నారన్నారు.ఈ దినోత్సవం మహిళల సామాజిక, ఆర్థిక, రాజకీయ విజయాలను గుర్తుచేస్తుందని తెలిపారు. లింగ వివక్ష తొలగించి, సాధికారత పెంచడానికి ప్రేరేపిస్తుందని వివరించారు.కొత్తగూడెంలో స్థానిక మహిళలు స్వచ్ఛత, విద్య, సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాడుతున్నారన్నారు.మహిళలు ఆకాశంలో సగం, అవకాశాల్లో సగం. మనమంతా కలిసి వారికి సమాన అవకాశాలు కల్పించేందుకు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో 59, 55 కార్పొరేటర్లు రావి రాంబాబు, సింగర హరి హోరన్ యాదవ్, రావి మమత, తేజవత్ భద్రమ్మ, పలువురు మహిళ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## త్రివేణి సరస్వతి క్యాంపస్ లో ఘనంగా ఫన్ ఫెస్ట్ - ఫేర్వెల్ వేడుకలు

లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం లోని త్రివేణి సరస్వతి క్యాంపస్ లో , హాస్టల్ విద్యార్థిని విద్యార్థులకు, ఫన్ ఫెస్ట్ -ఫేర్వెల్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని కొత్తగూడెం డివిజన్ డీఎస్పీ ఆదినారాయణ , లక్ష్మీదేవిపల్లి సిఐ వేంకటేశ్వరరావు, ఎస్ ఐ శ్రీనివాస్ రెడ్డి, కృష్ణవేణి - త్రివేణి విద్యాసంస్థల అధినేతలు మాచవరపు కోటేశ్వరరావు , గొల్లపూడి జగదీష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ విద్యార్థి జీవితం విలువైనదని, చెడు అలవాట్లకు లోనూ కావద్దని తెలిపారు. అనంతరం సిఐ వేంకటేశ్వరరావు మాట్లాడుతూ వ్యక్తిగత జీవితానికి , సెల్ ఫోన్ యొక్క అనుబంధం గురించి వాటి యొక్క మంచి చెడు లను గురించి వివరించారు. ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు మానవతా విలువలు గురించి తెలిపారు. అలానే మాచవరపు కోటేశ్వరరావు విద్యార్థులకు వారు వారి జీవితం లోని వివిధ దశల గురించి తెలిపారు.అలానే గొల్లపూడి జగదీష్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ,విద్యార్థుల అనుబంధాలను తెలిపారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు , విందు ,వినోదభరిత కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని , విద్యార్థులకు త్రివేణి విద్యాసంస్థల అధినేత గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సిఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ , ప్రిన్సిపల్స్ నేతాజీ , శ్రీనివాస్ సింగ్ , సూర్యనారాయణ మూర్తి , సౌజన్య కృతజ్ఞతలు తెలియజేశారు.



## రాజ్ మహమ్మద్, జాన్ బీ ట్రస్టు ఆధ్వర్యంలో

# మెగా ఉచిత కంటి వైద్య శిబిరం




కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– చంద్రుగొండ మండలంలోని తిప్పనపల్లి గ్రామపంచాయతీలోని మహమ్మద్ నగర్ లో రాజ్ మహమ్మద్ జాన్ బీ ట్రస్ట్ ప్రెసిడెంట్ పాషా జునేద్ ఆధ్వర్యంలో సర్పంచ్ దరావత్ రామారావు సహకారంతో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజ్ మహమ్మద్ జాన్బీ ట్రస్ట్ ద్వారా చాలా గ్రామాలలో మండలాలలో, జిల్లా లలో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. రానున్న కాలంలో ఇంకా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో దాదాపు 90 నుండి 100 మంది ఉచిత కంటి వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగిందన్నారు. అందులో




భాగంగా ఆరుగురికి కంటి ఆపరేషన్ చేయించే విధంగా ఖమ్మం హాస్పిటల్ లో వారిని పంపించడం జరిగిందని, సోమవారం వారికి కంటి ఆపరేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇలాగే ట్రస్టు ద్వారా మరిన్ని కార్యక్రమాలు చేపట్టినచో మాకు ఉపయోగకరంగా ఉంటుందని వారు ఈ సందర్భంగా మహమ్మద్ నగర్ ప్రజలు కోరడమైనది, ఈ కార్యక్రమంలోసర్పంచ్ దరావత్ రామారావు, ఉప సర్పంచ్ ఎస్డి.అజ్గర్, జల్లి కిరణ్, గుండమల్ల సంజయ్, ఎస్.కె రంజాన్, ఎస్డి గాలిబ్, ఎస్డి.షేర్ మహామ్మద్, షేక్.వలి ఆహ్మద్, షేక్. ఖైరుల్లా, షేక్ లాల్ అహమద్, షేక్ దావుద్, షేక్ కమల్, యూత్ రాజు, సిద్దయ్య, మ్యాక్సీ విజన్ శిభంది డాక్టర్ దేవేందర్ కందే శ్రీకాంత్ తాళ్లూరి ఖాజా పాషా స్టాఫ్, తదితరులు పాల్గొన్నారు.

---

## వసుంధర షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

- **పారిశుధ్య సిబ్బందికి బట్టలు పంపిణీ**
- **మూగ, చెవిటి పాఠశాలకు, అనాధ శరణాలయానికి రు.5వేలు సహాయం**
- **ఆర్యవైశ్య ఫెడరేషన్ అధ్యక్షులు తాటిపల్లి శంకర్ బాబు**




కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– వసుంధర షాపింగ్ మాల్ అధినేత, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు అయినటువంటి తాటిపల్లి శంకర్ బాబు, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ మహిళా విభాగ్ అధ్యక్షురాలు తాటిపల్లి రాజేశ్వరి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆదివారం స్థానిక వసుంధర షాపింగ్ మాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిదులు గా కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఎస్.లలిత కుమారి, గౌరవ అతిథిగా మూడవ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ డి. విజయ కుమారి




హాజరయ్యారు. అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని 11 మంది మున్సిపల్ మహిళా కార్మికులకు సన్మానం చేసి చీరలు బహుకరించడం జరిగింది. అలానే ఈరోజు జరిగిన లక్కీ డ్రా లో సుమారు రూ 16,వేలు విలువగల బంగారు లాకెట్ ని విజేతకు అందజేయడం జరిగింది. అలాగే సామాజిక సేవలో ముందుండి నడిపించే మహిళలైన రమాదేవి(వికాస్ తరంగిణి) గౌతమి స్పెషల్ స్కూల్ నిర్వహిస్తున్నటువంటి గౌతమి లకు రూ 5 వేల ఆర్థిక సహాయం, చిరు సత్కారం చేయడం జరిగింది. అలానే జ్యోతి వృద్ధాశ్రమాన్ని నిర్వహిస్తున్నటువంటి జ్యోతి కి కూడా రూ 5వేలు ఆర్థిక సహాయం, చిరు సత్కారం చేయడం జరిగింది. మహిళా దినోత్సవం లో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళకు కూడా బహుమతులు అందజేయడం జరిగింది.

---

# 4 ఇంక్లైన్ వద్ద అదుపు తప్పిన ద్విచక్ర వాహనం



చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని 4 ఇంక్లైన్ వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడటం వల్ల క్షతగాత్రునికి కాలు చేతులు విరిగినాయి. స్థానికులు 108 కి సమాచారం ఇవ్వగా 108 సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్న 108 అంబులెన్స్ లో ఈఎంటి శిరీష పైలెట్ హరి శంకర్ శతగాత్రునికి ప్రథమ చికిత్స నిర్వహిస్తూ కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. క్షతగాత్రుని పేరు హేమంత్ సుమారు 20 సంవత్సరాలు ఇతనిది రుద్రంపూర్ లోని ఎర్రగడ్డ ప్రాంతం రుద్రంపూర్ నుంచి కొత్తగూడెం వస్తుండగా సంఘటన జరిగినది

## మహిళా దినోత్సవం సందర్భంగా పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేసిన ప్రమీల..



దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం దమ్మపేట, మందలపల్లి గ్రామపంచాయతీ లలో పనిచేస్తున్న పారిశుధ్య మహిళా కార్మికులకు ఖమ్మం జిల్లా ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లెక్చరర్స్ సంఘం అధ్యక్షురాలు, సత్తుపల్లి ప్రభుత్వ బాలికల కళాశాల లెక్చరర్ బి ప్రమీల స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబుతో కలసి చీరల పంపిణీ చేశారు ఈ సందర్భంగా ప్రమీల మాట్లాడుతూ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం పారిశుధ్య మహిళా కార్మికులకు బట్టలు పంపిణీ కార్యక్రమం నిర్వర్తిస్తానని ఆమె తెలిపారు నిత్యం ప్రజా సేవలో పారిశుధ్యనికి నడుం బిగిస్తున్న కార్మికులకు చీరల పంపిణీ చేయడం ఆనందంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పగడాల రాంబాబు పాల్గొన్నారు.

## ఓణీల వేడుకలో పాల్గొన్న మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కేవీ సత్యనారాయణ..

దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో గుళ్ళ రాంబాబు కుమారి దంపతుల కుమార్తె ఓణీల వేడుక ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కెవి సత్యనారాయణ పాల్గొని వేడుక జరుపుకుంటున్న చిన్నారులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన పలువురిని ఆయన ఆత్మీయంగా పలకరించారు ఈ వేడుక కార్యక్రమానికి మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కె.వి సత్యనారాయణ తో పాటు సీనియర్ పాత్రికేయులు యార్లగడ్డ ఈశ్వరరావు, పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు దారా ప్రసాద్ (డీపీ ) పాత్రికేయుడు దర్శి ఫణి కుమార్, తదితరులు పాల్గొన్నారు..

